


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 10 సెప్టెంబరు 2021 సంపుటి : 03 సంచిక : 35 పేజీలు : 4 వెల : రూ 3-00



# కౌలు రైతుల రుణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: సీఎం జగన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన క్యాంప్ కార్యాలయంలో 216వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఎస్ఎల్‌బీసీ సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ.. "కోవిడ్‌లాంటి క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తున్న బ్యాంకులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. గడచిన 20 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా 2019?20లో దేశంలో పన్నుల ఆదాయం మొత్తం 3.38శాతం తగ్గింది. మరుసటి ఏడాది అంటే 2020?21లో కూడా కోవిడ్ విస్తరణను అడ్డుకోవడానికి లాక్‌డౌన్, ఇతరత్రా ఆంక్షల కారణంగా ఆర్థిక వ్యవస్థ మందగమనం కొనసాగింది" అన్నారు. "దేశ జీడీపీ వృద్ధిరేటు 7.25శాతం మేర పడిపోయింది. మొదటి త్రైమాసికంలో అయితే 24.43 శాతం మేర జీడీపీ వృద్ధిరేటు పడిపోయింది. ఈ క్లిష్ట సమయంలో బ్యాంకర్ల సహకారం కారణంగా దేశంతో పోలిస్తే ఏపీ సమర్థవంతమైన పనితీరు చూపిందనే చెప్పొచ్చు. 2020?21లో దేశ జీడీపీ 7.25 శాతం మేర తగ్గితే ఏపీలో 2.58 శాతానికి పరిమితమైంది. ఇందులో కీలక పాత్ర పోషించిన బ్యాంకర్లను అభినందిస్తున్నాను" అన్నారు సీఎం జగన్. "గతేడాది ఇదే పీరియడ్‌తో పోలిస్తే టర్మ్ రుణాలు రూ. 3,237 కోట్లు తక్కువగా నమోదయ్యాయని.. వ్యవసాయరంగానికి 1.32 శాతం తక్కువగా రుణ పంపిణీ ఉన్నట్టు గణాంకాల ద్వారా తెలుస్తోంది. అదే సమయంలో పంట రుణాలు 10.49 శాతం అధికంగా ఇచ్చినట్టు కనిపించడం సంతోషదాయకం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. "కౌలు రైతులకు రుణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బ్యాంకర్లను కోరుతున్నాను. ఇప్పటివరకూ 4,91,330 క్రాప్ కల్టివేటర్ రైట్‌కార్డ్స్ (సీసీఆర్‌సీ)లను ఇచ్చాం. వీరికి సీసీఆర్‌సీ కార్డులను ఇవ్వడమే కాదు, ఆ డేటాను ఈ?క్రాపింగ్‌లో పొందుపరిచాం. వీరంతా నిజంగా పంటను సాగుచేస్తున్న రైతులు. వీరి విషయంలో బ్యాంకర్లు ముందుకు వచ్చి, వారికి రుణాలు ఇవ్వాలి" అని సీఎం జగన్ సూచించారు. "రాష్ట్రంలో 10,778 రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించాం. విత్తనం నుంచి పంట విక్రయం దాకా రైతులను ఇవి ముందుండి నడిపిస్తాయి. ఆర్బీకేల్లోనే ఈ?క్రాపింగ్ కూడా చేస్తున్నాం. సాగు చేస్తున్న కమతం వద్దే రైతును నిలబెట్టి ఫొటో తీసి, జియో ట్యాగింగ్‌చేసి మరీ ఈ? క్రాపింగ్ చేస్తున్నాం. పంటను సాగుచేస్తున్న రైతుకు డిజిటల్ రశీదే కాదు, భౌతిక రశీదు కూడా ఇస్తున్నాం" అని సీఎం జగన్ తెలిపారు. "ఇప్పటికే బ్యాంకర్లు 9,160 ఆర్బీకేలను మ్యాపింగ్ చేసి అక్కడ బ్యాంకింగ్ కరస్పాండెంట్లను పెట్టాలని నిర్ణయించడమే కాక.. ఇప్పటికే 6,538 కరస్పాండెంట్లను పెట్టడం ప్రశంసనీయం. ఆ బ్యాంకింగ్ కరస్పాండెంట్ ఆర్బీకేను వినియోగించాలి.. అలాగే




బ్యాంకింగ్ కరస్పాండెంట్ సేవలు ఆర్బీకే వినియోగించుకోవాలి. ఈ?క్రాపింగ్ ప్రక్రియలో బ్యాంకింగ్ కరస్పాండెంట్ భాగం కావాలి" అన్నారు సీఎం జగన్. "బ్యాంకింగ్ విషయంలో వైయస్సార్ జిల్లాలో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తిచేశామని చెప్తున్నారు. బ్యాంకింగ్ రంగంలో డిజిటలైజేషన్ అంటే గ్రామాల్లోని ఆర్బీకేల్లో ఉన్న బ్యాంకింగ్ బిజినెస్ కరస్పాండెంట్లు.. బ్యాంకులుగా మారినప్పుడే డిజిటలైజేషన్ దిశగా గొప్ప అడుగు వేసినట్టు. వ్యవసాయానికి సంబంధించి రుణాలు ఇవ్వడం, ఈ? క్రాపింగ్ ద్వారా వారికి రుణాలు ఇవ్వడం.. ఇవన్నీ ఆర్బీకేల్లోని బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా చేయాలి. సంపూర్ణ డిజిటలైజేషన్‌కు ప్రతిరూపాలుగా ఆర్బీకేలను బ్యాంకర్లు తీర్చిదిద్దాలి" అని సీఎం జగన్ కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 31 లక్షల మంది మహిళలకు ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్‌చేసి ఇచ్చాం. ఇప్పటికే 10 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం ప్రారంభం అయ్యింది. మొదటి విడతలో 15 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణం చేస్తున్నాం. ఒక్కో లబ్ధిదారునికి కనీసంగా రూ. 4?5లక్షల ఆస్తిని సమకూరుస్తున్నాం. ఇంటి నిర్మాణంకోసం కనీసం ఒక్కొక్కరికి రూ. 35వేల రుణం ఇచ్చే దిశగా బ్యాంకులు అడుగులు ముందుకేయాలి. దీనివల్ల ఇళ్ల నిర్మాణంలో వారికి తగిన తోడ్పాటు లభిస్తుంది. బ్యాంకులు 3 శాతం వడ్డీకి ఇస్తే, మిగిలిన వడ్డీని ప్రభుత్వం భరిస్తుంది. దీనిపై బ్యాంకులు చురుగ్గా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను" అన్నారు సీఎం జగన్. 'ఇప్పటి వరకు 9.05 లక్షలమంది చిరువ్యాపారులు జగనన్న తోడు ద్వారా లబ్ధి పొందారు. లబ్ధిదారులందరికి రూ. 10వేల చొప్పున పెట్టుబడులు వచ్చాయి. దీనిపై వడ్డీని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. ప్రతి ఆరునెలలకు ఒకసారి కొత్తగా దరఖాస్తులు తీసుకోవడంతోపాటు, అందులో అర్హులైన వారికి రుణాలు మంజూరు ప్రక్రియ కొనసాగాలి.



## ఏపీలో కొత్తగా 1,439 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో కొత్తగా 1,439 కరోనా పాజిటివ్ కేసులు



నమోదు కాగా, 14 మంది కరోనా బారిన పడి మృతి చెందారు. గత 24 గంటల్లో వైరస్ నుంచి 1,311 మంది బాధితులు కోలుకోగా.. ఇప్పటివరకు 19,97,454 మంది బాధితులు కోలుకొని డిశ్చార్జి అయ్యారు. రాష్ట్రంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 13,964కు చేరింది. రాష్ట్రంలో ఇప్పటివరకు 2,71,61,870 శాంపిల్స్‌ను పరీక్షించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గురువారం రోజున హెల్త్ బులెటిన్ విడుదల చేసింది.

## ఏపీ హైకోర్టులో వినాయక ఉత్సవాలపై మరో పిటిషన్

అమరావతి: ఏపీ హైకోర్టులో వినాయక ఉత్సవాలపై మరో పిటిషన్ దాఖలైంది. పిటిషన్‌పై ఏపీ హైకోర్టు ధర్మాసనం విచారించింది. బహిరంగ ప్రదేశాల్లో ఉత్సవాలు నిర్వహించవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రైవేట్ స్థలాల్లో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకునేందుకు



గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బహిరంగ ప్రదేశాల్లో ఉత్సవాలు నిర్వహిస్తే కొవిడ్ వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని సూచించింది. దీన్ని ప్రజలు దృష్టిలో పెట్టుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది.

## తీవ్ర ఉద్రిక్తత.. నన్ను ఎక్కడికి తీసుకెళ్తున్నారో చెప్పండి.. : నారా లోకేష్

అమరావతి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఆయన్ను అదుపులోకి తీసుకున్నారని తెలుసుకున్న కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున కనకదుర్గ వారధి దగ్గరికి చేరుకున్నారు. దీంతో వారధి వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గన్నవరం ఎయిర్ పోర్టులోనే లోకేష్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఎక్కడికి తీసుకెళ్తున్నారో తెలియని పరిస్థితి. వారధి దగ్గరికి వచ్చేసరికి లోకేష్ కాన్వాయ్‌ను పోలీసులు ఆపేశారు. దీంతో విజయవాడ డీసీపీ హర్షవర్ధన్‌రాజుతో లోకేష్ వాగ్వాదానికి దిగారు. ఒకానొక సందర్భంలో లోకేష్‌పై ఓ పోలీసు అధికారి చెయ్యేసి లాగడం గమనార్హం. అసలు తనను ఎక్కడికి తీసుకువెళ్తున్నారో చెప్పాలని లోకేష్.. పోలీసులను నిలదీశారు. ఇప్పటివరకూ తాను పోలీసులకు సహకరించానని.. అయినా ఎందుకిలా చేస్తున్నారని ఆయన తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. నోటీసులిచ్చి.. ఏ సెక్షన్ కింద అదుపులోకి తీసుకున్నారో చెప్పాలని పోలీసులపై లోకేష్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పటికే కొంతమంది కార్యకర్తలు కనకదుర్గ వారధి దగ్గరకు చేరుకోకా.. ఇంకా భారీగానే టీడీపీ కార్యకర్తలు చేరుకుంటున్నారు. కాగా.. ఇవాళ ఉదయం నుంచి లోకేశ్ నరసరావుపేట పర్యటనపై సర్వత్రా టెన్షన్ వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచే గుంటూరు జిల్లాలో పలువురు తెలుగు తమ్ముళ్లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. లోకేష్ వస్తున్నారని తెలుసుకుని గన్నవరం ఎయిర్‌పోర్టుకు దగ్గరకు భారీగా టీడీపీ కార్యకర్తలు చేరుకోగా.. పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి

రామచంద్రపురం: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. రామచంద్రపురం పురపాలక పరిధిలోని చాకలిపేట మున్సిపల్ హైస్కూల్‌ను మంత్రి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో నాడు?నేడు పనులను పరిశీలించారు. విద్యాకానుక కిట్ల పంపిణీపై ఆరా తీశారు. జగనన్న గోరుముద్ద పథకం అమలు తెలుసుకునేందుకు స్వయంగా తెలుసుకునే ప్రయత్నం చేశారు. విద్యార్థులకు వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. నాణ్యతైన ఆహారం అందిస్తున్నారని సిబ్బందిని అభినందించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రోడ్ల దుస్థితికి నాటి టీడీపీ ప్రభుత్వమే కారణమని ఆయన విమర్శించారు. నాణ్యతకు తిలోదకాలిచ్చిన రోడ్ల నిర్మాణాలు మూడేళ్లు తిరగకుండా ధ్వంసమయ్యాయన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ. 5 వేల కోట్లతో రోడ్ల మరమ్మతులు చేయాలని ఆదేశించారన్నారు.

# లోకేశ్ ఎలా అల్లరి చేయాలో చంద్రబాబు శిక్షణ: మంత్రి కన్నబాబు




అమరావతి: తనయుడు లోకేశ్ ఎలా అల్లరి చేయాలో తండ్రి చంద్రబాబు నాయుడు శిక్షణ ఇస్తున్నట్లుందని మంత్రి కురసాల కన్నబాబు ఎద్దేవా చేశారు. ఏడు నెలల కిందట జరిగిన సంఘటనలో ప్రభుత్వం ఎలా వ్యవహరించిదో అందరికీ తెలుసని పేర్కొన్నారు. వాళ్లకి ప్రజలపై ప్రేమ లేదు.. తండ్రి స్క్రీన్ ప్లేలో లోకేశ్ నటిస్తున్నాడని కన్నబాబు విమర్శించారు. మహిళల భద్రతలో ఎవరితోనో చెప్పించుకోవాల్సిన అవసరం తమ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. టీడీపీలో కూడా లోకేశ్ నాయకత్వాన్ని అంగీకరించడం లేదని చెప్పారు. అందుకే ఇలాంటి డ్రామాలు అని పేర్కొన్నారు. జేసీ దివాకర్ రెడ్డి బస్సు ప్రమాదం జరిగితే తమ నాయకుడు వెళితే కేసులు పెట్టింది ఏ ప్రభుత్వం..? రన్ వేపై నిలిపివేసి దుర్మార్గంగా వ్యవహరించింది ఎవరు..? ఏం తప్పు చేశారని ఆ రోజు కాపులు కంచాలు కొట్టారని వేల మందిపై కేసులు పెట్టారు..? అని నిలదీశారు. ప్రజాస్వామ్య పద్ధతిన జరుగుతున్న పరిపాలన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదని పేర్కొన్నారు. రాజకీయంగా లోకేశ్‌ని టీడీపీలో యాక్సెప్టెన్సీ కోసం ఈ డ్రామాలన్నీ అని మంత్రి కన్నబాబు తెలిపారు. అంతకుముందు వ్యవసాయ శాఖ అభివృద్ధిపై కన్నబాబు మాట్లాడుతూ.. 'గ్రామ స్థాయి వరకు బ్యాంకింగ్ వ్యవస్థను డిజిటలైజ్ చేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెప్పారు. దానికి కావాల్సిన మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. కరోనా నేపథ్యంలో రాష్ట్రం పురోగతి సాధించడానికి బ్యాంకర్స్ సహకారం బాగుందని సీఎం చెప్పారు. ఇతర రాష్ట్రాలకంటే సమర్థంగా పని చేసిందని జీడీపీ తెలుపుతోంది. 10.49 శాతం పంటరుణాలు అధికంగా ఇచ్చాం. కౌలు రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక విధానం తేవాలని సీఎం ఆదేశించారు. వ్యవసాయం చేసే ప్రతి ఒక్కరికి రుణ పరపతి కల్పించాలని సీఎం కోరారు. 9,160 ఆర్బీకేల్లో బ్యాంకింగ్ కరస్పాన్డెంట్స్ నియామకం చేయాలని సీఎం కోరారని, ఇప్పటికే 6 వేల మందిని నియమించాం. ఆర్బీకేలు బ్యాంకింగ్ సేవల అనుసంధానం పూర్తయితే సంపూర్ణమైన డిజిటలైజ్ జరుగుతుంది. ఎంఎస్ఎంఈలకు పూర్తిగా సహకరించేందుకు బ్యాంకులు ముందుకు రావాలని సీఎం జగన్ కోరారని, అత్యధిక ఉద్యోగ కల్పన ఈ రంగమే ఇస్తుందని, దాన్ని ప్రోత్సాహించాలని సీఎం జగన్ స్పష్టం చేసినట్లు కన్నబాబు తెలిపారు.

# పోలవరం గ్యాప్-3 కాంక్రీట్ డ్యామ్ నిర్మాణం పూర్తి

అమరావతి: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఒక్కొక్కటీ పూర్తి చేసుకుంటూ శరవేగంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుంది. ఓవైపు వరదలు మరో వైపు కరోనా వంటి విపత్కర పరిస్దితులున్నా.. అనుకున్న లక్ష్యం సాధించే దిశగా పోలవరం ప్రాజెక్టు పనులు సాగుతున్నాయి.



పోలవరం ప్రాజెక్టు పనుల్లో కీలకమైన గ్యాప్–3 నిర్మాణం పూర్తయ్యింది. ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్ట్ సీఈ సుధాకర్ బాబు, ఎస్ఈ నరసింహమూర్తి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి గ్యాప్–3 కాంక్రీట్ పనులను పూర్తి చేశారు. పోలవరం ప్రాజెక్ట్‌లో కీలకమైన ఈ గ్యాప్–3 కాంక్రీట్ డ్యామ్ నిర్మాణాన్ని మేఘా ఇంజనీరింగ్ సంస్థ పూర్తి చేసింది. 153.50 మీ పొడవు, 53.320మీ ఎత్తు, 8.50 మీ వెడల్పుతో గ్యాప్–3 కాంక్రీట్ డ్యామ్ నిర్మాణం పూర్తయ్యింది. దీనికి గాను 23,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్‌ని వినియోగించినట్లు అధికారులు తెలిపారు. పోలవరం హెడ్ వర్క్సలో 3 ఈసీఆర్ఎఫ్ డ్యాంలలో గ్యాప్–3 ఒకటి. గ్యాప్–1, గ్యాప్–2 ఈసీఆర్ఎఫ్‌లు రాక్ ఫిల్ డ్యామ్‌లు కాగా గ్యాప్–3 మాత్రం కాంక్రీట్ డ్యామ్. గ్యాప్–3 కాంక్రీట్ డ్యామ్ నిర్మాణ పూర్తి సందర్భంగా నిర్వహించిన పూజాకార్యక్రమంలో ఇరిగేషన్ అడ్వైజర్ గిరిధర్ రెడ్డి, ఈఈలు పాండురంగారావు, మల్లిఖార్జునరావు, ఆదిరెడ్డి, డీఈఈ ఎమ్.కె.డి.వి ప్రసాద్, ఏఈఈ శ్రీధర్, మేఘా ఇంజనీరింగ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రంగరాజన్, జీఎంలు ఎం.ముద్దుకృష్ణ, దేవ్ మని మిశ్రా, ఏజీఎంలు కె.రాజేష్ కుమార్, క్రాంతి కుమార్, మేనేజర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కేబినెట్ లోకి సజ్జల

విజయవాడ, సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)జగన్ కొత్త మంత్రి వర్గం గురించి అపుడే ఊహాగానాలు చాలా వినిపిస్తున్నాయి. జగన్ ఈసారి ఏర్పాటు చేయబోయేది కచ్చితంగా ఎన్నికల క్యాబినెట్. సమర్థులు నోరున్న వారు అందులో వచ్చి చేరుతారు. ఇక జగన్ మాటే వేదంగా భావించే వారు కూడా ఈసారి మంత్రులుగా కనిపిస్తారు. జగన్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే వారికే పెద్ద పీట వేస్తారని అంటున్నారు. అలా కనుక ఆలోచిస్తే ఇపుడున్న ఎమ్మెల్యేలు కాకుండా కొత్త వారు కూడా మంత్రులుగా వచ్చి చేరే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. వైఎస్సార్ కి ఆత్మ కేవీపీ రామచంద్రరావు అయితే జగన్ కి నీడ తోడు అన్నది సజ్జల రామకృష్ణారెడ్డి అని చెబుతారు. జగన్ మనసులో ఏముందో అదే సజ్జల రామకృష్ణారెడ్డి నోటి వెంట వస్తుంది. అంతకు మించి ఒక్క అక్షరం కూడా ఆయన కొత్తగా చేర్చరు, పేర్చరు అంటారు. ఇక జగన్ కి అధికార ప్రతినిధి అయినా ఆయనే, అంతరాత్మ అయినా ఆయనే అంటారు. జగన్ దగ్గర సజ్జలకు ఉన్న చనువు ఎవరికీ లేదు. ఆయన మంత్రులందరి కంటే పెద్ద మంత్రిగా ప్రభుత్వంలో ఉన్నారు. అలాంటి సజ్జల రామకృష్ణారెడ్డి సేవలను జగన్ ఇంకా ఎక్కువగా ఉపయోగించుకోవాలని చూస్తున్నారుట. క్యాబినెట్ విస్తరణ అంటూ చేపడితే ఎవరూ ఊహించని వారే మంత్రులు అవుతారు అన్న టాక్ చాలా కాలంగా ఉంది. జగన్ తొలి మంత్రి వర్గంలోనే ఎన్నో వింతలూ విశేషాలూ చూపించారు. ఈసారి దానికి మించి కథ ఉంటుంది అంటున్నారు.



ఇక జగన్ సీఎం అయ్యే నాటికి సజ్జల రామకృష్ణారెడ్డి ఏమీ కారు. ఆయన ఊసు కూడా పెద్దగా ఎక్కడా వినిపించలేదు. కానీ ఇపుడు మాత్రం సజ్జల సర్వశ్వంగా ఉన్నారు. ఆయనే కన్నూ ముక్కూ చెవి అని కూడా చెబుతారు.

# సంపాదకీయం


శుక్రవారం 10 సెప్టెంబరు 2021

## పాకిస్తాన్ కు ఆఫ్ఘన్ ముప్పు

తాలిబన్లని విశృంఖలంగా పెంచి పోషించి, మానవ మృగాలుగా తయారు చేసింది పాకిస్తాన్, సౌదీ అరేబియా, రష్యా దేశాలు. కానీ ఇప్పుడు తాలిబన్లకి పరోక్షంగా సహకరిస్తూ అఫ్ఘానిస్థాన్‌లోని ఖనిజ సంపదపై చైనా కన్నేసింది. తన డేట్ ట్రాప్ పాలసీతో మధ్య ఆదాయ దేశాలను కబ్జా చేసుకోవాలని చూస్తున్న చైనా దుందుడుకుగా వ్యవహరిస్తుంది. రష్యా కూడా అమెరికాపై ఉన్న వ్యతిరేకతతో తాలిబన్లకు పరోక్షంగా సహకరించే అవకాశం ఉంది. వీటి వలన తాలిబన్లు మరింతగా రెచ్చిపోయి విజృంభించే అవకాశం ఉంది. ముఖ్యంగా మహిళలపై వీరు విధిస్తున్న ఆంక్షలు ఏ మానవుడు ఒప్పుకోలేడు. ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం అఫ్ఘాన్‌లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన గురించి ఏమాత్రం మాట్లాడకపోవడం సిగ్గుచేటు. మన దేశంలో పదేపదే కశ్మీర్ గురించి అక్కడ ప్రజల హక్కుల గురించి మీడియాలో మాట్లాడే సెక్యులరిస్టు, వివిధ పార్టీల నాయకులకు అఫ్ఘానిస్థాన్‌లో జరుగుతున్న హక్కుల ఉల్లంఘనపై నోరు మెదపకపోవడం విడ్డూరంగా అనిపిస్తుంది. నిత్యం బాంబుల మోతలతో, బుల్లెట్ల శబ్దాలతో, ఊచకోతలతో రోజు వార్తల్లో నిలుస్తూ, ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరి మధ్య చర్చకు వస్తున్న అఫ్ఘానిస్థాన్ పరిస్థితి, అమెరికా బలగాల నిష్క్రమణ తర్వాత పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డ చందంగా తయారయింది. ఒకప్పుడు ఆర్యుల జనజీవనానికి స్థానం అయిన ఈ దేశం ఆర్యానా, గాంధార, కాంభోజ దేశంగా, ఖోరసాన్‌గా చరిత్రలో నిలిచింది. కానీ ఇప్పుడు విధ్వంసక మూకలైన తాలిబన్ల చేతిలో బందీ అయి, దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. తాలిబన్లు అఫ్ఘాన్‌కి పట్టిన క్యాన్సర్ లాంటి వాళ్ళు. శస్త్రచికిత్స చేసి పూర్తిగా తొలగించాల్సింది పోయి తాత్కాలిక ఉపశమనంగా అమెరికా, వారి సైన్యాన్ని మందుల రూపంలో ఆ దేశంలో ఉంచింది. స్థానిక మద్దతుతో రోగనిరోధక శక్తిగా పని చేయాల్సిన సైనికులను తయారు చేయలేక పోయింది. ప్రభుత్వం కూడా అవినీతి బురదలో కూరుకుపోయి బలహీనమైంది. తుదకు ఏమీ చేయలేక చేతులెత్తేసి తాత్కాలిక మందు లాంటి తమ సైన్యాన్ని వెనక్కి తీసుకోగానే క్యాన్సర్ లాంటి తాలిబన్లు అఫ్ఘానిస్థాన్‌ని హస్తగతం చేసుకున్నారు. దీనితో భవిష్యత్తులో బాహ్య ప్రపంచానికి అఫ్ఘానిస్థాన్‌లో అభివృద్ధి కనబడకుండాపోయి పూర్తిగా అంధకారంలోకి కూరుకుపోయే అవకాశాలు ఉన్నాయి అని ప్రపంచ రాజకీయ విశ్లేషకులు ఆందోళన చెందుతున్నారు. బలమైన గిరిజన సమూహాల కలయికే అఫ్ఘానిస్థాన్ అని అంటారు. ఎందుకంటే దేశ ప్రజలందరిలో 80% గిరిజనులుగా కొండలకే పరిమితమయ్యారు. 90 శాతం మంది పల్లెల్లోనే ఉన్నా కొందరు మాత్రం ప్రతికూల పరిస్థితులను దాటుకుని, చిన్న చిన్న నగరాలను ఏర్పాటు చేసుకోగలిగారు. అందుకు ప్రధాన కారణం భారీ స్థాయి వ్యవసాయం మాత్రం కాదు భారతదేశం అందించిన సహకారం మాత్రమే అని గ్రహించాల్సిన అవసరం ఉంది. 1996 నుండి 2001 వరకు తాలిబన్ ప్రభుత్వంలో ప్రజలు నిత్యం రక్తపాతం, బాంబుల శబ్దాలతో, ఆంక్షలతో, యుద్ధాలతో నష్టపోయారు. దేశంలో మానవ హక్కులను కాలరాసి, మహిళలను హింసించి, వ్యక్తిగత స్వేచ్ఛను విస్మరించి పాలన కొనసాగించారు. దీని వలన నష్టపోయిన అఫ్ఘానిస్థాన్ పునర్నిర్మాణంలో భారత్ కీలకమైన పాత్రను పోషించింది. 2011 వ సంవత్సరంలో ఇరాన్, భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా మౌలిక సదుపాయాలకు, విద్య, శాస్త్ర సాంకేతిక, సైనికుల శిక్షణ, సహకారంలో భాగంగా 300 కోట్లు ఖర్చు చేశారు. దాదాపు ముప్పై నాలుగు ప్రాంతాలలో 400 పైగా ప్రాజెక్టులను చేపట్టారు. అఫ్ఘానిస్థాన్, మధ్య ఆసియాకు వర్తక వాణిజ్యాల కోసం ఇరాన్ దేశంతో ఇండియా 2016లో ఒప్పందం కుదుర్చుకుంది. ఇరాన్‌లోని చాబహార్ పోర్టు ద్వారా జహెదా ప్రాంతం నుండి అఫ్ఘానిస్థాన్‌లోని జెరంజ్ ప్రాంతం వరకు 218 కిలోమీటర్ల హైవే నిర్మాణాన్ని చేపట్టింది. అఫ్ఘానిస్థాన్‌లోని ప్రముఖ పట్టణాలైన హెరాత్, డెలారం, కాందహార్, ఘజిని, కాబూల్, మేజర్ -ఇ -షరీఫ్‌లను అనుసంధానిస్తూ నిర్మించే గర్ లాండ్ హై వే నిర్మాణం ను చేపట్టింది. కరోనా సమయంలో 75 వేల టన్నుల గోధుమలను అఫ్ఘానిస్థాన్‌కి ఉచితంగా పంపించింది. అఫ్ఘానిస్థాన్ పార్లమెంట్ భవనాన్ని 9 కోట్ల డాలర్లతో నిర్మించి 2015వ సంవత్సరంలో భారత ప్రధాని నరేంద్ర మోడీతో ప్రారంభించింది. అఫ్ఘానిస్థాన్, భారత్ మధ్య స్నేహానికి గుర్తుగా ఫ్రెండ్ షిప్ డ్యాం పేరుతో సల్మా డ్యామ్ ని నిర్మించింది. హెరాత్ ప్రాంతంలో హరీ కుడ్ నది పై జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశారు. దీని వలన 75 వేల హెక్టార్ల సాగుభూమి వినియోగంలోకి వస్తోంది. 42 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. కాబూల్ నదిపై సాతూల్ డ్యాం నిర్మాణం గురించి ఒప్పందం చేసుకుంది. బాఘ్లున్ ప్రావెన్స్‌లోని ఫుల్ ? ఎ ? ఖుమ్రి నుండి కాబుల్ వరకు 2020 కెవిడిసి ట్రాన్స్ మిషన్ లైన్ వేశారు. అఫ్ఘాన్‌లోని మున్సిపాలిటీలకు ప్రజా రవాణా గూర్చి 105 వాహనాలను ఉచితంగా అందజేశారు. అఫ్ఘాన్ సైనికులకు 285 ఆర్మీ వాహనాలను అందజేశారు. ఆగాఖాన్ హెరిటేజ్ ప్రాజెక్టు ద్వారా బాలాహిసార్ కోటను మరమ్మతు చేయించేందుకు ఒక మిలియన్ డాలర్ల నిధిని ఏర్పాటు చేశారు. తాలిబన్ల పాలన అంటేనే ఉగ్రవాదుల అడ్డ అనే సందేహం ఉంది. దీని వలన భారత్ పై ఏ విధమైన ప్రభావం చూపుతుందో అనే ఆందోళన, అనేక సందేహాలు వున్నాయి. ఇస్లామిక్ టెర్రరిజం వలన భారత్‌కు మరింత ప్రమాదం సంభవిస్తుందో అనే సందేహం ఉంది. తాలిబన్ పాలన అంతమైన తర్వాత పునర్నిర్మాణంలో కీలక భూమిక పోషించిన భారత్‌ను గుర్తిస్తారో లేదో? అమెరికాకు సన్నిహిత దేశంగా పాకిస్తాన్‌కి శత్రుదేశంగా ఉన్నా భారత్ విషయంలో తాలిబన్లు సానుకూలంగా స్పందిస్తారని ఆశ లేదు. 1990లలో భారత్ పట్ల ఉగ్రవాద దాడులను ఎగదోసిన తాలిబన్లు ఇప్పుడు కూడా పాకిస్తాన్‌తో కలిసి ఏ విధంగా ప్రవర్తిస్తారో తెలియాల్సి ఉంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత ఇప్పుడిప్పుడే బలపడుతున్న కశ్మీర్లో మళ్లీ ముజాహిదీన్ తీవ్రవాదులు రెచ్చిపోయే అవకాశం ఉంది అనే సందేహం వస్తుంది. తాలిబన్లకు పరోక్షంగా సహకరిస్తున్న చైనా వల్ల బంగ్లా, చైనా సరిహద్దుల్లో సీమాంతర తీవ్రవాదం పెరిగే అవకాశం ఉంది. పాకిస్తాన్‌లో జరుగుతున్న బెలూచిస్థాన్ ఉద్యమంపై తాలిబన్ల సాయం తీసుకుని అక్కడి బలగాలను కశ్మీర్ సరిహద్దులలో మోహరించి మళ్లీ కవ్వింపు చర్యలకు పాల్పడే అవకాశం ఉంది. ఇటీవల తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించబోము అని దోహాలో జరిగిన నైన్ పాయింట్ అగ్రిమెంట్ పై సంతకం చేయడం భారత్‌పై తాలిబన్ల వైఖరి ఏ విధంగా ఉంటుందో అనే ప్రశ్న ఉదయిస్తుంది. తాలిబన్ ప్రభుత్వాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలన్నీ తప్పక గుర్తించవలసిన పరిస్థితి వస్తుందా! అని నివృత్తి ఉంది. 2000 సంవత్సరంలో యుద్ధాలు చేసినట్లు మళ్లీ ఇప్పుడు తాలిబన్ల అంతం పేరుతో అమెరికా సహా అగ్రదేశాలు యుద్ధాలకు సిద్ధపడతారా! యుద్ధం చేసే అవకాశం ఉందా? అని అనిపిస్తుంది. భారతదేశం మాత్రం అఫ్ఘానిస్థాన్ విషయంలో అభివృద్ధి, పరస్పర సంబంధాల పునరుద్ధరణకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూనే ఉంది.

# భయపెడుతున్న కరోనా...

విశాఖపట్టణం, సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)దేశాన్నంతా కరోనా వణికిస్తుంటే ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖను మాత్రం వైరల్ ఫీవర్స్ వణికిస్తున్నాయి. జిల్లాలో మన్యం మొదలుకొని మెట్రోపాలిటన్ సిటీ వరకు జనాలంతా మంచాన పడుతున్నారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే విశాఖ జిల్లాలోనే ఎక్కువగా డెంగ్యూ కేసులు నమోదు అవుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం సైతం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టింది. విశాఖ జిల్లాలో డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు పంజా విసురుతున్నాయి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ జ్వర పీడుతులతో కిటకిటలాడుతున్నాయి. వైరల్ ఫీవర్ల బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నట్లు నివేదికలు అందుతున్నాయి. చిన్నారులు, వృద్ధులు, మహిళలు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల వారిని, అన్ని వయసుల వారిని వైరల్ ఫీవర్లు పట్టి పీడిస్తున్నాయిచివరకు జిల్లాలోని కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరిజన నాయకుడు, ఉన్నత విద్యావంతుడైన లోకుల గాంధీనీ సైతం డెంగ్యూ బలిగొంది. డెంగ్యూ బారిన పడ్డ 38 ఏళ్ల లోకుల గాంధీ విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతూ క్రిందటి నెల మృతి చెందారు. ప్రత్యేకించి విశాఖ నగరంలో, పట్టణ ప్రాంతాల్లో డెంగ్యూ జ్వరాల సంఖ్య ఎక్కువగా ఉంది. తాజా నివేదిక ప్రకారం.. గత నెలలో 241 నమోదవగా, సెప్టెంబరులో ఆరు రోజుల్లోనే 43 కొత్త కేసులొచ్చాయి. ఆగస్టులో రోజుకు సగటున 8 కేసులుండగా.. ఈ నెలలో అది కాస్తా 10కి మించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది మొత్తంగా 462 డెంగీ కేసులు రికార్డవ్వగా.. అందులో 280 డెంగ్యూ కేసులు జీవీఎంసీ పరిధిలోనే నమోదయ్యాయి. మలేరియా కేసులు కూడా గతంకన్నా పెరిగాయి. జిల్లాలో ఈ



ఏడాది ఇప్పటివరకు మలేరియా కేసులు 708 నమోదయ్యాయి. ఆగస్టులో జిల్లా వ్యాప్తంగా 100కేసులు నమోదు కాగా ఈ నెలలో 10 నమోదయ్యాయి. 31 చికెన్ గున్యా కేసులు నమోదయ్యాయి. ప్రత్యేకించి విశాఖలోని కేజీహెచ్లో గత రెండ్రోజుల్లోనే 60 మంది డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలతో వచ్చి చేరారు. వీరు కాకుండా గతకొన్నాళ్లుగా రోజుకు 200 మంది వరకూ జ్వర బాధితులు ఓపీలో చికిత్స చేయించుకుని వెళ్తున్నారు. ఓ వైపు కరోనా.. మరోవైపు డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా వైరల్ ఫీవర్‌లు జిల్లా వాసులను వెంటాడుతున్నాయి. అన్నింటికీ జ్వరం, దగ్గు కామన్ కావటంతో ఏది కరోనా నో, ఏది డెంగ్యూ వ్యాధో, ఏది మలేరియా నో తెలియక జనాలు సతమతమవుతున్నారు. జ్వరాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సూక్ష్మ పరిశీలన ఉండాలంటున్నారు ప్రతిపక్ష టీడీపీ నేతలు. రోగులకు కావాల్సిన ప్లేట్లెట్స్ కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలాఉంటే.. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో కంటే విశాఖ జిల్లాలో విషజ్వరాలు సంఖ్య కాస్త ఎక్కువగా ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం విశాఖ జిల్లా పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని ఆధ్వర్యంలో మంగళవారం విశాఖలోని వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఏరీనాలో జిల్లాలోని సీజనల్ వ్యాధులపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి కన్నబాబు, పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ తో పాటు, అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో విషజ్వరాలు ఎక్కువగా నమోదవుతున్న దగ్గర అధికార యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని తెలిపారు. జ్వరాలపై రెగ్యులర్‌గా సర్వే కొనసాగుతుందని, ఎక్కువ కేసులు ఉన్నచోట స్పెషల్ శానిటేషన్ డ్రైవ్, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. టెస్ట్ ఎక్విప్‌మెంట, మందులు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. డెంగ్యూ జ్వరాలను ఆరోగ్య శ్రీ క్రింద సీఎం చేర్చినట్లు మంత్రులు తెలిపారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ సైతం జిల్లాపై ఉండటంతో ఇప్పుడు విషజ్వరాల నియంత్రణ జిల్లా అధికార యంత్రాంగానికి సవాల్‌గా మారింది. ఇటు జీవీఎంసీ పరిధితో పాటు అటు రూరల్, ఏజెన్సీ ప్రాంతాల్లోనూ అధికారులు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లను నిర్వహిస్తున్నారు. డెంగ్యూ మలేరియా జ్వరాల నివారణ పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు.

## దుకూడు పెంచిన నరేంద్ర

గుంటూరు, సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స)టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ రాజకీయం ఒక్కసారిగా దూకుడుగా మారింది. గుంటూరు జిల్లా పొన్నూరు నుంచి వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ధూళిపాళ్ల నరేంద్ర గత ఎన్నికల్లో కిలారు రోశయ్య చేతిలో స్వల్ప తేడాతో తొలిసారి ఓటమి పాలయ్యారు. ధూళిపాళ్ల నరేంద్ర గతంలో ప్రతిపక్షంలో ఉన్నా నాటి అధికార పక్షంపై గట్టిగా ఎటాక్ చేసేవారు. ఆ తర్వాత గత ఐదేళ్లు అధికార పక్షంలో ఉన్నప్పుడు మాత్రం పూర్తి స్లో అయిపోయారు. ముఖ్యంగా సీనియర్‌ను అయినా తనకు మంత్రి పదవి ఇవ్వలేదన్న ఆవేదనతో ఆయన పార్టీని ఏ మాత్రం పట్టించుకోలేదు. గత ఐదేళ్లు పూర్తిగా నియోజకవర్గానికి పరిమితమై పోయారు. అప్పుడు సీఆర్డీయేపై ఎన్ని విమర్శలు వచ్చినా.. ఆ ప్రాంతం ఆయన నియోజకవర్గంలో ఉన్నా కూడా తనకేం సంబంధం లేదన్నట్టుగా ఉన్నారు. ఇక గత ఎన్నికల్లో ఓడిపోయాక కూడా పార్టీ నేతలను ఎందరినో ప్రభుత్వం, అధికార పార్టీ టార్గెట్ చేసినా ధూళిపాళ్ల నరేంద్ర మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగానే ఉన్నారు. ఎప్పుడు అయితే సంగం డెయిరీ విషయంలో అక్రమాలు జరిగాయని నరేంద్రను ప్రభుత్వం, అధికార పార్టీ పెద్దలు ఒత్తిడి చేసి మరీ టార్గెట్ చేశారో అప్పటి నుంచి ధూళిపాళ్ల నరేంద్రలో మార్పు మొదలైంది. నరేంద్ర ఈ కేసులో జైలులో కూడా ఉండి వచ్చారు. నరేంద్ర బయటకు వచ్చాక చాలా దూకుడుగా వెళుతున్నారు. గుంటూరు జిల్లాలో ఎక్కడ ఏం జరిగినా వెంటనే స్పందిస్తున్నారు. రమ్య హత్య విషయంలో మిగిలిన టీడీపీ నేతల కంటే ముందే ఆయన స్పందించి అక్కడకు చేరుకుని ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఇక ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమూల్ డెయిరీని తీసుకు వస్తుంటే దానికి గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో ఏ మాత్రం స్కోప్ ఇవ్వకూడదని ధూళిపాళ్ల నరేంద్ర పట్టుదలతో ఫైట్ చేస్తున్నారు. ముఖ్యంగా సంగం డెయిరీ బ్రాంచ్‌లు విపరీతంగా పెంచుకుంటూ పోవడంతో పాటు డెయిరీ బిజినెస్ విస్తరిస్తున్నారు. ఇక గోదావరి జిల్లాల్లో కూడా సంగం డెయిరీ

బిజినెస్ స్టార్ట్ చేస్తూ అమూల్‌కు పోటీగా దూకుడుగానే ముందుకు వెళుతున్నారు. మరోవైపు చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో అమూల్‌కు పోటీగా సంగం డెయిరీ కార్యకలాపాలు విస్తృతంగా ప్రారంభమయ్యాయి. ధూళిపాళ్ల నరేంద్ర అమూల్‌కు షాక్ ఇచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేస్తూ సంగం డెయిరీ బిజినెస్ విస్తరిస్తున్నారు. అటు రాజకీయంగా టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నా ముందే తాను ఉన్నానంటూ బయటకు వస్తున్నారు. ఇటు సాధారణ ప్రజలకు ప్రభుత్వం నుంచి ఏ చిన్న ఇబ్బంది వచ్చినా బయటకు వచ్చి మరీ విమర్శలు చేస్తున్నారు. ఏదేమైనా అరెస్టుకు ముందు వరకు తనకేం పట్టనట్టుగా ఉన్న ధూళిపాళ్ల నరేంద్రలో ఇప్పుడు వచ్చిన మార్పు గుంటూరు జిల్లా పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఏదేమైనా ధూళిపాళ్ల నరేంద్రలో కసి పెరిగిందన్నది వాస్తవం

## క్రెడిట్ కోసం కేంద్రం తాపత్రయం

ఏలూరు, సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)పోలవరం జాతీయ ప్రాజెక్ట్ అనేది పేరుకు మాత్రమే అన్న చందంగా మారిపోయింది. నీతి ఆయోగ్ ను ఒప్పించి కేంద్రం పూర్తి చేయాలిసిన ప్రాజెక్ట్ ను కమిషన్ లకు కక్కుర్తిపడి వేగంగా మేమె కట్టుకుంటామని ప్రజలకు ప్రచారం చేసుకున్న గత టిడిపి సర్కార్ నిర్మాణం చేపట్టింది. పోలవరం ప్రాజెక్ట్ మొదలు పెట్టింది వైఎస్ఆర్ ముఖ్యమంత్రి గా అయితే ఆ క్రెడిట్ తనఖాతాలో వేసుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి ఉచిత రవాణా ఏర్పాటు చేసి ఉచిత భోజనాలు పెట్టి మరీ రాష్ట్రంలో ప్రజలను పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు తీసుకుపోయింది బాబు ప్రభుత్వం. ఈ స్థాయిలో చంద్రబాబు సర్కార్ కిందా మీదా పడినా ప్రధాని గా ఉన్న మోడీ గత ఎన్నికల ప్రచారంలో ఈ ప్రాజెక్ట్ ను ఎటిఎం కింద వాడేశారంటూ బాంబు పేల్చారు. పోలవరం ప్రాజెక్ట్ పై చంద్రబాబు నింగి నేలా కమ్మేశాలా చేసిన ప్రచారాన్ని గత ఎన్నికల్లో ప్రజలు విశ్వసించలేదు. ఆయన దారుణంగా ఓటమి పాలు అయ్యారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి అఖండ మెజారిటీ తో అధికారం చేపట్టింది. జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. తన తండ్రి కల ను నే నెరవేరుస్తా అంటూ కేంద్రానికి పోలవరాన్ని అప్పగించకుండా రాష్ట్రమే పూర్తి చేస్తుందని టిడిపి దారిలోనే ముందుకు సాగారు జగన్. అంతకుముందు పోలవరం ప్రాజెక్ట్ ను కేంద్రానికి అప్పగించాలన్న వైసిపి అధికారంలోకి వచ్చాకా ఆ మాటే మరచిపోవడం మరోసారి ఏపీకి శాపంగా మారింది. ఇప్పుడు కేంద్రం ఆట మళ్ళీ మొదలు పెట్టింది. చంద్రబాబు ప్రభుత్వానికి పోలవరం నిధుల విడుదలలో ఎలా వేధించిందో అంతకుమించి ఏడిపిస్తుంది జగన్ సర్కార్ ను. కనీసం బాబు ఎన్డీయే నుంచి బయటకు వచ్చాక పోలవరంలో జరుగుతున్న అన్యాయాన్ని ధర్మపోరాట దీక్షల్లో ప్రస్తావించి మోడీ ని నిలదీసేవారు. కానీ వైసిపి ప్రభుత్వం అదీ చేయలేక కేంద్రాన్ని తన బృందాలతో బతిమాలే పని మాత్రమే చేయడం విమర్శలకు దారి తీస్తుందిపోలవరం ప్రాజెక్ట్ పై నీలి నీడలు కమ్ముకుంటూనే వస్తున్నాయి. పనులు వేగంగా జరుగుతున్నా కొర్రీల మీద కొర్రీలు వేస్తూ కేంద్రం ఏపీ లో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆడుకుంటూ వస్తున్న సంగతి అందరికి తేటతెల్లం అయిపోతుంది. తాజాగా మరోసారి ప్రాజెక్ట్ అంచనాలపై కేంద్ర జలశక్తి సంఘం పోలవరం అథారిటీ ని వివరాలు పంపాలని కోరింది. ఇప్పటికి 2013 ? 14 అంచనాల ప్రకారమే నిధులు చెల్లిస్తామంటున్న కేంద్రం పార్లమెంట్ లో ఒకలా బయట మరోలా నాటకాలు ఆడుతుంది. ఏపీకి న్యాయంగా ఖర్చు చేసిన సొమ్ము చెల్లించాలిసి ఉన్నా ఆ సొమ్ము తొక్కిపెట్టి ఆర్థిక శాఖ ఇక్కట్లు సృష్టిస్తూనే వస్తుంది. కారణం 2018- 19 పెరిగిన అంచనా విలువ ప్రకారం 55 వేలకోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఇందులో 20 వేలకోట్ల రూపాయలకే ఇప్పటివరకు కేంద్రం అంగీకరించింది. 11 వేలకోట్ల రూపాయలు ఇప్పటికే చెల్లించినట్లు పార్లమెంట్ లో ప్రకటించిన నేపథ్యంలో ఏపీ పునర్విభజన చట్టం లో ఇచ్చిన హామీని సైతం కేంద్రం అమలు చేసేందుకు ఏ మాత్రం సిద్ధంగా లేనట్లే కనిపిస్తుంది. మరో 44 వేలకోట్ల రూపాయలను కేంద్రం ఎప్పటికి ఏపీకి ఇస్తుంది. 2005 నుంచి మొదలై ఇప్పటికి 2021 నడుస్తున్నా ఐదు వంతుల్లో ఒకవంతు మాత్రమే ఖర్చు పెడితే మిగిలిన సొమ్ము ఎవరు భరిస్తారన్నది ప్రశ్నార్ధకమే. ఈ విధంగా చేయడం ద్వారా నిర్మాణ భాధ్యతను వైసిపి సర్కార్ స్వచ్ఛందంగా వదులుకోక తప్పదని అంటున్నారు. అలా ప్రాజెక్ట్ క్రెడిట్ ను కేంద్రం దక్కించుకోవాలనుకోవడం వల్లే నిధుల వ్యవహారంలో ఇబ్బందులు ఏర్పరుస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## పెట్టుబడులకు అడ్డుగా మారిన రాజధాని..?

విజయవాడ, సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)మేం పెట్టుబడులు పెడతాము మీ రాజధాని ఏంటో చెప్పండి అని పారిశ్రామికవేత్తలు వైసీపీ సర్కార్ పెద్దలను అడిగినట్లుగా ఆ మధ్య ప్రచారం అయితే సాగింది. అయితే వైసీపీ సర్కార్ మూడు ప్రాంతాలు, మూడు రాజధానుల కాన్సెప్ట్ వినిపించేసరికి కొందరు వెనక్కి వెళ్ళారని కూడా చెబుతారు. ఇది ఒక విధంగా గందరగోళ వ్యవహారమే. ఎందుకంటే దేశంలో ఎక్కడా లేని కాన్సెప్ట్. ఒకవేళ సక్సెస్ అయితే ఏపీ వెంటనే దేశం నడుస్తుందేమో. కానీ ఇది కొత్త విధానం కాబట్టి ఎవరైనా కొంత అయోమయానికి గురి కావడం సహజమే. ఇదిలా ఉంటే ఏపీకి రాజధాని లేకుండా చేశారు అంటూ విపక్షాలు ఇప్పటికీ గోల పెడుతూంటాయి. అసలు ఇంతకీ ఏపీకి అమరావతి రాజధాని గా ఉంటే సిరులు కురిపించే కల్పవల్లిగా మారేదా అన్నదే చర్చ. మేం దిగిపోయేనాటికి ఎనభై శాతం పనులు అమరావతి రాజధానికి సంబంధించి పూర్తి చేశామని తరచూ బడాయిగా టీడీపీ చెప్పుకుంటూ ఉంటుంది. కేవలం ఇరవై శాతం ఖర్చు చేస్తే చాలు అమరావతి ఏపీ మొత్తాన్ని ఈ పాటికి పోషించేది అన్నది వారు అనే మాట. కానీ అక్కడ అంత అభివృద్ధి నిజానికి జరిగిందా. వైసీపీ సర్కార్ అధికారంలోకి వచ్చాక తక్కువ మొత్తం ఖర్చుతోనే ధీటైన రాజధానిగా ఈపాటికి మారేదా అంటే అది డౌటే అని అన్న వారూ ఉన్నారు. అమరావతిలో హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ వంటివి చంద్రబాబు హయాంలో వచ్చాయి. మిగిలిన వాటిలో నవ నగరాలు అన్న భారీ బాహుబలి కాన్సెప్ట్ కాగితాల మీదనే ఉంది. కొన్ని ప్రాజెక్టులకు ఇచ్చిన స్థలాలు అలాగే ఉన్నాయి. ఇలా ఉన్న అమరావతి జగన్ ఏలుబడిలో కనిపించింది. మరో వైపు సింగపూర్ లోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ కంపెనీలతో తో కుదుర్చుకున్న లోపభూయిష్ట ఒప్పదం కంటిన్యూ అయితే ఏపీకి దశాబ్దాల పాటు ఇక్కట్లు వచ్చేవని అన్న వారూ ఉన్నారు. అయితే మూడు రాజధానులకు బదులుగా అమరావతిని ఎంతో కొంత అభివృద్ధి చేసి ఉంటే ఈపాటికి రాజధానిగా మాత్రం ఉండేది అన్నది నిజం. ఆ మీదట పెట్టుబడులు పెట్టండని అమరావతితో పాటు విశాఖను చూపించినా కూడా సర్కార్ కి ఇబ్బందులు ఉండేవి కావు. అలాగే పెట్టుబడిదారులకు పేరుకు అమరావతి రాజధానిని చూపించినా వారిని విశాఖ వైపు సులువుగా మళ్ళించవచ్చు, అలాగే కర్నూలు లోనూ పెట్టుబడులకు అడిగే వీలుండేది. ఒక కేరాఫ్ అడ్రస్ గా మాత్రం అమరావతి ఉపయోగపడేది అన్నది మాత్రం నిజం. మూడు రాజధానులు అంటూ కూర్చోవడం వల్ల అసలూ పోయే, వడ్డీ పోయే అన్నట్లుగా సీన్ తయారైంది అన్నది

వాస్తవమే అంటున్నారు. ఏ దేశానికైనా రాష్ట్రానికైనా రాజధానిని చూస్తేనే రాబడి వస్తుంది. అందువల్ల ఒక పర్మనెంట్ ప్లేస్ ని దానికి చూపించాలి. ఆ మీదట ఎన్ని రకాల నగరాలు అయినా నిర్మించుకోవచ్చు. నిజానికి ఏపీకి విశాఖ చాలా కలసి వచ్చే నగరం. చంద్రబాబు తొలి సీఎం గా దాన్ని వినియోగించుకోలేకపోయారు. జగన్ విషయానికి వస్తే మూడు రాజధానుల పేరిట కాలక్షేపం చేయడంతో విశాఖ ఎందుకూ కాకుండా వట్టిపోతోంది. అయితే టీడీపీ అనుకూల మీడియా రాతలు మాత్రం అమరావతి సంపదను సృష్టించేదని, దాన్ని పాడుపెట్టడం వల్లనే జగన్ సర్కార్ అప్పుల పాలు అవుతోందని విశ్లేషిస్తోంది. ఇది పాక్షిక నిజం మాత్రమే. అమరావతిని రాజధానిగా అయిదేళ్లలో బాబు చేయలేనిది జగన్ రెండేళ్ళలో చేసేది కూడా ఏమీ ఉండదు, కానీ దాన్ని రాజధానిగా చూపిస్తూ విశాఖలో ప్రగతికి బాటలు వేసుకునే తెలివిడి వైసీపీ ఏలికలకు కొరవడినందువల్లనే ఇపుడు అన్ని రకాలుగా చెడింది అన్న మాట అయితే ఉంది. దీన్ని భరించక తప్పదు కూడా

## విజయ్ ప్రసాద్ కు బిగిస్తున్న ఉచ్చు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)ఆయనకు పదవి ఇలా వచ్చిందో లేదో అలా అరెస్ట్ అయ్యారు. ఆయన ఏడేళ్ళుగా అధికారానికి దూరంగా ఉంటున్నారు. వైసీపీలో చేరినా కూడా ఏ పదవీ దక్కలేదు. ఇన్నాళ్ళకు అధినాయకుడు జగన్ కరుణించి సమున్నతమైన పదవి ఇస్తే పాత కేసులు వెంటాడుతున్నాయి. ఆయన ఎవరో కాదు విశాఖ అర్బన్ జిల్లాకు వైసీపీ ప్రెసిడెంట్ గా ఒకనాడు బాధ్యతలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్. ఆయనను జగన్ రాష్ట్ర స్థాయిలో కీలకమైన ఎడ్యుకేషన్ కార్పోరేషన్ కి చైర్మన్ గా నియమించారు. ఆయన కూడా ఇన్నాళ్ళకు ఒక అధికారిక హోదా దక్కింది అని ఆనందించారు. ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక ఈ సంబరం ఇంకా అలా ఉండగానే ఎపుడో ఉన్న పాత కేసులు ఆయన్ని వెంటాడాయి. మళ్ళ విజయప్రసాద్ పూర్వాశ్రమంలో చిట్ ఫండ్ బిజినెస్ చేసేవారు. దాంతో అక్కడ అవకతవకలు జరిగాయన్న దాని మీద ఒడిషా నుంచి వచ్చిన సీఐడి, క్ర బ్రాంచ్ పోలీసులు మళ్ళ విజయ ప్రసాద్ ను అదుపులోకి తీసుకున్నారు. సుమారు 36 కోట్లకు పైగా ఆర్ధిక నేరాలకు మళ్ళ పాల్పడినట్లుగా ఒడిషాలో మళ్ళ మీద కేసు నమోదు అయింది. దీంతో విచారణ పేరు మీద ఆయన్ని అరెస్ట్ చేయడంతో విశాఖ వైసీపీ మొత్తానికి షాక్ తగిలినట్లు అయింది. ఇది రాజకీయంగాను సంచలనంగా మారింది. మళ్ళ విజయ ప్రసాద్ 2019 ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నుంచి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. ఇక పార్టీ కోసం పనిచేస్తూ ఆర్ధికంగా ఆయన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇపుడిపుడే ఆయన తన బలాన్ని మళ్ళీ పెంచుకుంటున్నారు. తాజాగా ఆయనకు కొత్త పదవి రావడంతో ఆయనకు ఎయిర్ పోర్టు నుంచి నివాసం దాకా పెద్ద సంఖ్యలో క్యాడర్ తరలివచ్చింది. అది చూసిన వారు మళ్ళ విజయ ప్రసాద్ 2024 ఎన్నికలలో గెలిచి తీరుతారు అని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే గణబాబు కూడా ఇనాయిక్టివ్ కావడంతో మళ్ళకు చాన్స్ దక్కుతుంది అనుకున్నారు. కానీ ఈ కేసులో అరెస్ట్ కావడంతో ఆయన పొలిటికల్ కెరీర్ మీద మాయని మచ్చ పడినట్లు అయిందని అంటున్నారు. విశాఖలోని వైసీపీ నేతలలో కీలకంగా ఉన్న మళ్ల విజయప్రసాద్ కీలకమైన ఆర్ధిక నేరాలకు సంబంధించి అరెస్ట్ కావడం వైసీపీలో చర్చగా ఉంది. మళ్ళ విజయ ప్రసాద్ కెరీర్ పడుతూ లేస్తూ సాగుతోంది. ఆయన కేవలం ఒకే ఒక్కసారి ఎమ్మెల్యేగా పనిచేశారు. వచ్చే సారి గెలిస్తే రాజకీయంగా ఆయనకు అన్ని అవకాశాలు ఉంటాయి. మరి ఆయన ఈ విధంగా ఇబ్బందులలో పడిపోవడాన్ని చూసి జగన్ టికెట్ ఇస్తారా. ఇచ్చినా జనాలు ఆదరిస్తారా. ప్రత్యర్ధులు దీన్ని సాకుగా చేసుకుని ఆయన్ని ఓడించకుండా ఉంటారా అన్నదే అనుచరుల బాధగా ఉందిట. మొత్తానికి మళ్ళ విజయ ప్రసాద్ రాజకీయ జాతకం శుభం వైపుగా మళ్ళేదెపుడో అంటున్నారు

## గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలో హైటెన్షన్

గుంటూరు గురువారం ఉదయం నుంచి గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలో హైటెన్షన్ నెలకొంది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పర్యటన సంధర్భంగా గుంటూరులో టీడీపీ నేతలను ముందస్తు అరెస్ట్ చేసారు. నరసరావు పేటలో హత్యకు గురైన అనుషా కుటుంబ సభ్యులను పరామర్శించడానికి లోకేష్ పర్యటిస్తారు. అయన పర్యటనకు పోలీసులు అనుమతి నిరాకరచించారు. ఈ నేపధ్యంలో పార్టీ ముఖ్య నేతలను ముందస్తు అరెస్ట్ లు చేసారు. చిలకలూరిపేటలో మాజీమంత్రి పుల్లారావు, నరసరావుపేట టీడీపీ ఇన్ చార్జీ అరవింద్ బాబు, సత్తెనపల్లి లో టీడీపీ నేత శివరామ్ లను హౌస్ అరెస్ట్ చేసారు.

## భూ కుంభకోణంలో కేసులో తొలి వికెట్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)విశాఖపట్నంలో వంద కోట్ల భూ కుంభకోణంలో కేసులో తొలి వికెట్ భూ కుంభకోణంలో కేసులో తొలి వికెట్ పడింది. రూల్స్‌కు విరుద్ధంగా వ్యవహరించారంటూ విశాఖ రూరల్ తహశీల్దార్ నరసింహమూర్తిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. తుమ్మల కృష్ణచౌదరికి చెందిన 12.26 ఎకరాల భూమిని తహశీల్దార్ నరసింహమూర్తి ఆన్‌లైన్ నుంచి తొలగించినట్టు గుర్తించారు. ఒకేరోజు డిజిటల్ సైన్ రివోక్, మళ్లీ పునరుద్ధరించడంతో అనుమానాలు తలెత్తాయి. కొమ్మాదిలో 100 కోట్లు విలువచేసే 12.26 ఎకరాల భూ వ్యవహారంలో సరిగా వ్యవహరించలేదని సస్పెన్షన్ వేటు పడింది. జిల్లా కలెక్టర్ మల్లికార్జున్ ఉత్తర్వులు జారీ చేశారు. సాగర నగరం విశాఖలో సోమవారం భారీ భూ కుంభకోణం బయటపడిన సంగతి తెలిసిందే. ల్యాండ్ ఓనర్ విదేశాల్లో ఉండటాన్ని అదనుసుగా చేసుకొని గ్యాంబ్లర్స్ వంద కోట్ల విలువైన భూమిని ఓ ప్రజాప్రతినిధికి అమ్మేందుకు ప్రయత్నించారు. విశాఖ అడ్డాగా జరిగిన ఈ భారీ ల్యాండ్ స్కామ్‌లో కీలక నిందితుల్ని పోలీసులు పట్టుకున్నారు. విశాఖలో రూ. 80కోట్ల రూపాయల విలువ చేసే భూమిని యజమాని ప్రమేయం లేకుండా అమ్మాలని కొందరు ప్లాన్ వేశారు. ఇందుకోసం తప్పుడు జీపీఏ తెప్పించి?భూమిని కొనుగోలు చేసేందుకు వచ్చిన వాళ్లను మోసం చేశారు. కొమ్మాదిలో 12.26 ఎకరాల భూమికి యజమానిగా ఉన్నారు తుమ్మల కృష్ణచౌదరి. కొద్దిరోజుల క్రితమే ల్యాండ్ ఓనర్ అమెరికాకు వెళ్లారు. అయితే ఓనర్ స్థానికంగా లేకపోవడంతో కోట్లు విలువ చేసే ఆ 12.26 ఎకరాల భూమిని పలుకుబడి ఉన్న వ్యక్తులకు కట్టబెడితే కోట్లు వచ్చిపడతాయని భావించారు గ్యాంబ్లర్స్. తుమ్మల కృష్ణచౌదరికి పరిచయమున్న శ్రీనివాసరావు అనే వ్యక్తి.. ఇందుకు పక్కా ప్లాన్ వేశాడు. జగదీష్ అనే మరో వ్యక్తితో కలిసి ఏడాదిన్నర క్రితం ఇదే ల్యాండ్‌ని అమ్మేందుకు సిద్ధమయ్యారు.

## అఖిల స్థానంలో ఏ.వి. సుబ్బారెడ్డి



కర్నూలు, సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)భూమా అఖిలప్రియకు రాజకీయంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఒకవైపు కుటుంబంలో విభేదాలు, ఆస్తి పంపకాల్లో తేడాలతో తలనొప్పి ఉండగా, అఖిలప్రియను తెలుగుదేశం పార్టీ కూడా దూరం పెట్టే పరిస్థితి వచ్చింది. భూమా నాగిరెడ్డికి అత్యంత సన్నిహితుడు ఏవీ సుబ్బారెడ్డిని టీడీపీ అధిష్టానం ఎంకరేజ్ చేసేందుకు సిద్ధమవుతుంది. ఈ మేరకు సంకేతాలు కూడా వెలువడుతున్నాయి. దీంతో భూమా కుటుంబాన్ని చంద్రబాబు వచ్చే ఎన్నికలకు దూరం పెట్టనున్నారని తెలుస్తోంది. భూమా నాగిరెడ్డి మరణం తర్వాత ఆ కుటుంబానికి అఖిలప్రియ పెద్దదిక్కయింది. చంద్రబాబు కూడా ఆమెను మంత్రిని చేశారు. అయితే మంత్రి పదవి ఇచ్చినా పట్టు పెంచుకోవాల్సిన అఖిలప్రియ మరింత బలహీనమయ్యారు. తన వారినందరినీ దూరం చేసుకున్నారు. భూమా వర్గాన్ని పట్టించుకోకపోవడంతో వారంతా మెల్లగా సైడ్ అయిపోయారు. ఇక భూమా కుటుంబంలో కూడా పొరపచ్చాలుతలెత్తాయ. భూమా సోదరుల కుమారులు బీజేపీలో చేరిపోయారు. ఇక 2019 ఎన్నికలలో ఓటమి పాలయిన తర్వాత భూమా అఖలప్రియ మరింత ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా ఆమె భర్త భార్గవ్ రామ్ జోక్యంతో ఆళ్లగడ్డ, నంద్యాలలో భూమా వర్గం ఆగ్రహంతో ఉంది. ఏవీ సుబ్బారెడ్డిపై హత్య కుట్రకేసు సంచలనమే అయింది. దీనిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఇది ఎప్పటికైనా భూమా అఖిలప్రియకు ఇబ్బంది అని తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించింది. దీనికి తోడు హైదరాబాద్ లో భూముల విషయంలో కిడ్నాప్ కేసు కూడా అఖిలప్రియ కుటుంబానికి చుట్టుకుంది. దీంతో చంద్రబాబు రాజకీయంగా భూమా అఖిలప్రియకు పట్టులేదని గుర్తించారు. ఆ కుటుంబంలో ఒక్కరికే టిక్కెట్ ఇస్తే బాగుంటుందని నిర్ణయించారు. నంద్యాల, ఆళ్లగడ్డలో ఏదో ఒకటి భూమా కుటుంబానికి ఇచ్చి, ఒకటి ఏవీ సుబ్బారెడ్డికి ఇవ్వాలన్నది చంద్రబాబు ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏవీ సుబ్బారెడ్డికి ఈ విధంగా పరోక్ష సంకేతాలు పంపినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం మీద భూమా ఫ్యామిలీని చంద్రబాబు సైడ్ చేసేటట్లే కన్పిస్తుంది.

## వినాయకుడి మట్టి విగ్రహాలు పంపిణీ

డోన్ సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్) వినాయక చవితి సంధర్భంగా విగ్రహాల దాతలుడోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మరియు డాక్టర్ సుంకన్న చేతులు మీదుగా విశ్వహిందూ పరిషత్ వారు వినాయకుడి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు,స్థానిక పట్టణంలోకర్నూల్ నుండి ధర్మ ప్రచార ప్రముక్ అనంత విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ మట్టి విగ్రహాల వలన పర్యావరణానికి మేలు జరుగుతుంది మరియు నిమజ్జనం చేయడం వలన చెరువులో నీరు పంట పొలాలకు వెళ్లి పంటలు బాగా పండుతాయని తెలియజేశారు విగ్రహాల దాత డోన్ మున్సిపల్ చైర్మన్ సప్త శైల రాజేష్, డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్ హరికిషన్ మరియు ముఖ్యఅతిథిగా డాక్టర్ సుంకన్న కర్నూల్ విశ్వహిందూ పరిషత్ ప్రసాద్ డోన్ ప్రఖండ గౌరవాధ్యక్షులు జగన్మోహన్, డోన్ ప్రఖండ కార్యదర్శులు పామయ్య, శ్రీరామ్ జిల్లా సహకార్యదర్శి రామకృష్ణ జిల్లా ధర్మ ప్రచార జీవన్, ఈశ్వర్, నాగరాజు తదితరులు మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## ఇంటర్మీడియట్ పరీక్షలు పక్కాగా నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ జె. నివాస్

మచిలీపట్నం సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)కృష్ణా జిల్లాలో ఈనెల 15 నుంచి 23 వరకు జరిగే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె. నివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయ సమావేశ మందిరంలో పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశంజరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జె. నివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సవత్సరంలో 54,908 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, అందులో 90శాతం విద్యార్థులు పరీక్షకు హాజరు కావచ్చు అన్నారు. అలాగే రెండవ సంవత్సరంలో 59,951 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరువుతారని అందులో తక్కువ శాతం మంది మాత్రమే హాజరుకావచ్చు అన్నారు. కోవిడ్ కారణంగా ప్రభుత్వం విద్యార్థులందరినీ గతంలో పాస్ చేసిందన్నారు. అయితే ఇంకా మెరుగ్గా మార్కులు రాలేదని విద్యార్థులు నిరుత్సాహపడకుండా అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తుందన్నారు

## ఈ-క్రాప్ తోనే ప్రభుత్వ పథకాలు వర్తింపు

తుగ్గలి ఈ-క్రాప్ తోనే ప్రభుత్వ పథకాలు రైతులకు వర్తిస్తాయని ఏ.ఓ పవన్ కుమార్ తెలియజేసారు. గురువారం రోజున స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండల అగ్రికల్చర్ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ-పంట నమోదు చేయించుకోవాలని,అలాగే పంట నమోదు కాకపోతే ఎటువంటి పథకాలు వర్తించవని,కావున ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని ఏ.ఓ తెలియజేశారు. పంట నమోదు అయిన తర్వాత రైతు తన వేలిముద్ర వేయాలని,అలాగే ప్రతి రైతుభరోసా కేంద్రంలో ఎరువులు,పురుగులు మరియు మందులు అందుబాటులో ఉన్నాయని ఏ.ఓ తెలియజేసారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ మాట్లాడుతూ పశువులు,మేకలకు టీకాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేసారు. సెరికల్చర్ అసిస్టెంట్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పట్టు పరిశ్రమ సబ్సిడీ కింద షేడ్ నెట్ లు ఇవ్వబడునని,అలాగే ప్రకృతి వ్యవసాయం గురించి లింగన్న వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ పవన్ కుమార్,సెరికల్చర్ అసిస్టెంట్ నాగేశ్వర్ రెడ్డి,వెటర్నరీ ఆఫీసర్ లక్ష్మన్న,ప్రణీత మండల అగ్రికల్చర్ సలహా మండలి చైర్మన్ సోమశేఖర్ రెడ్డి,బోర్డు మెంబర్స్ లింగన్న, నాగేంద్ర,ఏఈఓ లు రంగన్న,లక్ష్మీ చైతన్య,విఏఏ లోహిత్ కుమార్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ముగిసిన పవిత్రోత్సవాలు

తిరుపతి, సెప్టెంబర్ 09, ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు గురువారం ముగిశాయి. ఇందులో భాగంగా సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. ఉదయం బాలబోగం, చతుష్టానార్చన, మహాపూర్ణాహుతి, పవిత్ర విసర్జన, ఉద్వాసనలు, కుంబప్రోక్షణ, మహానివేదన చేపట్టారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఏకాంతంగా ఉత్సవమూర్తుల ఊరేగింపు చేపడతారు..

# లోకేష్ పర్యటనకు అనుమతినివ్వాలి



### అధికారులు కోర్టులముందు దోషులుగా నిలబడతారు

విజయవాడ సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్) మానవ హక్కులు, చట్టాల్ని ఉల్లంఘించే అధికారులు న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబడతారు. వేలాది మందితో సజ్జల సభకు వర్తించని కోవిడ్ నిబంధనలు లోకేష్ పర్యటనకు వర్తిస్తాయాని టీడీపీ నేత కిమిడి కళా వెంకట్రావు ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో రెండేళ్లలోనే మహిళలపై సుమారు 500 వరకు అత్యాచారాలు, అఘాయిత్యాలు చోటుచేసుకున్నాయి. దీనికి డీజీపీ ఏం సమాధానం చెబుతారు? తాడేపల్లిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నివాసానికి కూతవేటు దూరంలో యువతిపై సామూహిక అత్యాచారం జరిగితే నిందితుడైన వెంకట్ రెడ్డిని మూడు నెలలు దాటినా ఇంతవరకు ఎందుకు పట్టుకోలేక పోయారు? ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అనుచరులైతే పట్టుకోరా? వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలే మహిళలను లైంగికంగా హింసిస్తూ రాసలీలల్లో మునిగి తేలుతు అంబోతుల్లా వ్యవహరిస్తున్నారు. వీరిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనికి డీజీపీ ఏం సమాధానం చెబుతారు? అధికార పార్టీ నేతలే అఘాయిత్యాలకు పాల్పడుతుంటే.. ఇక రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, నేరాలకు ఎలా అడ్డుకట్ట పడుతుంది? గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో మైనార్టీ దంపతులు ఆటోలో వెళ్తుండగా వారిపట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారి పట్ల పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళితే పట్టించుకోలేదు. దీనికి డీజీపీ ఏం సమాధానం చెబుతారు? సత్తెనపల్లి నియోజకవర్గంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న భర్తను బెదిరించి భార్యపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే.. ఇది తమ పరిధిలోనిది కాదంటూ సత్తెనపల్లి పోలీసులు తప్పించుకున్నారు. దీనికి డీజీపీ ఏం సమాధానం చెబుతారు? నిర్భయ చట్టం కింద కేంద్రం రాష్ట్రానికి రూ.139 కోట్లు విడుదల చేస్తే కేవలం రూ.30 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టడం జగన్మోహన్ రెడ్డి చేతగానితనం కాదా? దీనికి డీజీపీ ఏం సమాధానం చెబుతారు? దిశ చట్టం కింద ముగ్గురికి ఉరిశిక్ష, 20 మందికి యావజ్జీవ కారాశిక్ష వేశామని చెప్పిన హోంమంత్రి, డీజీపీ .. వారి వివరాలు బహిర్గతం చేయాలి. లేనిపక్షంలో ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అయన డిమాండ్ చేసారు. జ కట్టుకున్న భార్యను హింసించిన అధికారికి జగన్ రెడ్డి ఉన్నత పదవులు ఇచ్చి సత్కరిస్తే.. మహిళపై నేరాలు ఎలా తగ్గుతాయి? రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య యుతంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారు బాధితులకు అండగా నిలుస్తుంటే అడ్డుకోవడం దుర్మార్గం. కడప జిల్లా ప్రొద్దుటూరులో సజ్జల రామకృష్ణారెడ్డి వేలాది మందితో నిర్వహించిన సమావేశానికి అడ్డురాని కరోనా నిబంధనలు లోకేష్ గారికే అడ్డువస్తాయా? మీ అరాచకాలతో మానవ హక్కులు, చట్టాల్ని ఉల్లంఘిస్తే భవిష్యత్ లో అధికారులు న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుందనే విషయాన్ని గ్రహించాలి. గతంలో వైఎస్, జగన్ రెడ్డి అవినీతి, అక్రమాలకు అండగా నిలిచిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నేడు కోర్టుల చుట్టూ తిరుగుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా చేస్తున్న నారా లోకేష్ పర్యటనకు అనుమతి ఇవ్వాలని అయన అన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డి ఈ కార్యాలయం ముట్టడి సీపీఐ

డోన్ రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీలు ట్రూ ఆఫ్ చార్జీల పేరిట అదనపు భారాలు వేయడాన్ని నిరసిస్తూ సిపి ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపుమేరకు డోన్ విద్యుత్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ముట్టడి ధర్నా నిర్వహించి అనంతరం విద్యుత్ అధికారికి వినతి పత్రము ఇవ్వడం జరిగింది. అంతరం జరిగిన సభకు పట్టణ సహాయ కార్యదర్శి కె ప్రభాకర్ అధ్యక్షత వహించారు ,సీపీఐ డోన్ నియోజకవర్గ కార్యదర్శి ఎన్.రంగ నాయుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, కె.రాధాకృష్ణ ,ఏపిజియస్ జిల్లా కార్యదర్శి. మోట.రాముడు, ఖలీల్ భాషా ,బొంతిరాళ్ల గ్రామ సర్పంచి రవి మోహన్, ఏ ఐ వై యఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి.పులి శేఖర్,వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి. నారాయణ ఏఐటీయూసీ అధ్యక్ష,కార్యదర్శి. అబ్బాస్, పుల్లయ్య, రైతు సంఘము గౌరవఅధ్యక్షుడు ,ఆర్.బి.చిన్న రంగన్నమాట్లాడుతూ ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ సంస్థల ఖర్చులను వినియోగదారులు చెల్లించాలని విపరీతంగా భారం మోపి పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని.వారు డిమెండ్ చేశారు,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు తలొగ్గి విద్యుత్ ట్రూ అప్ చార్జెస్ పేరుతో ప్రజల పైన భారం మోపుతోంది ఇది చాలా దుర్మార్గం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట తప్పం మడమ తిప్పం అని పదే పదే చెప్పి మా ప్రభుత్వం వస్తే ఐదు సంవత్సరాల వరకు విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి గారు తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త కొత్త మెలికలు పెడుతూ ప్రజలపై ఆర్థిక భారం మోపడం దుర్మార్గమని అన్నారు కరెంటు చార్జీలు తగ్గించకుంటే పోతే గతంలో చంద్రబాబు నాయుడు కి పట్టిన గతే సి యం జగన్ మోహన్ రెడ్డి పడుతుందని హెచ్చరించారు. వెంటనే పెరిగిన చార్జీలు ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వైయస్సార్ నగర్ వెంకటేశ్వర్లు మధు కలచట్ల చంద్రశేఖర్ ,కె.సుంకన్న.కొండయ్య,లక్ష్మీదేవి, తది తరులు పాల్గొన్నారు.

# కేరళలో భారీగా కేసులు..



తిరువనంతపురం, సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)కరోనా వైరస్ అన్ని రాష్ట్రాల్లో అదుపులోనే ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ కేరళలో మాత్రం విజృంభిస్తోంది. దేశంలో నమోదవుతున్న 70 శాతం కేసులు ఇక్కడి నుంచే వస్తున్నాయి.కేరళలో వైరస్ వ్యాప్తి అంతకంతకు పెరిగిపోతోంది. గత మూడు రోజుల నుంచి వరుసగా ఐదేసీ వేల చొప్పున కొత్త కేసులు పెరుగుతూ వచ్చాయి. అయితే, గడిచిన 24గంటల్లో నమోదైన కేసులు మరింత కలవరానికి గురిచేస్తో?ంది. ఇవాళ కొత్తగా 30,196 మందికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. గడిచిన 24గంటల్లో మరో 27,579 మంది కరోనా బాధితులు వైరస్ బారి నుంచి కోలుకున్నారు. కరోనా మరణాలు కూడా ఇవాళ భారీగానే పెరిగాయి. కొత్తగా 181 మంది కరోనా బాధితులు ప్రాణాలను కోల్పోయారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 22,001 కు పెరిగింది. పరీక్ష సానుకూలత రేటు 17.63 శాతంగా నమోదైంది.జిల్లాల వారీగా పాజిటివ్ కేసుల గణాంకాలు పరిశీలిస్తే.. త్రిస్సూర్ ? 3832, ఎర్నాకులం ? 3611, కోజికోడ్ ? 3058, తిరువనంతపురం ? 2900, కొల్లాం ? 2717, మలప్పురం ? 2580, పాలక్కాడ్ ? 2288, కొట్టాయం ? 2214, అలప్పుజ ? 1645, కన్నూర్ ? 1433, ఇడుక్కి ? 1333, పతనంతిట్ట ? 1181, వయనాడ్ ? 894, మరియు కాసరగోడ్ ? 510 కేసులు నమోదయ్యాయి. కాగా, ప్రస్తుతం కేరళ రాష్ట్ర వ్యాప్తంగా 2,39,480 యాక్టివ్ కేసులు ఉన్నాయి.కేరళలో కరోనా మహమ్మరి విజృంభణతో సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. తమిళనాడు సరిహద్దు జిల్లాల్లో ఎమర్జెన్సీ హెల్త్ క్యాంపులు ఏర్పటు చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కన్యాకుమారి , కోయంబత్తూరు, నీలగిరి జిల్లాలకు కేరళ నుంచి వస్తున్న వాళ్లకు కచ్చితంగా వైద్యపరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. సరిహద్దు జిల్లాల్లో వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. వ్యాక్సిన్ రెండు డోస్‌లు పూర్తి చేసుకున్న వాళ్లకు తమిళనాడు లోకి అనుమతిస్తున్నారు.సరిహద్దు జిల్లాల్లో 30 హెల్త్‌క్యాంప్‌లు ఏర్పాటు చేశారు. వైరస్ లక్షణాలు ఉన్న వాళ్లను గుర్తించి చికిత్సకు తగిన ఏర్పాట్లు చేశారు.కేరళలో కేసులు విజృంభిస్తున్నాయి. అక్కడికక్కడే కంట్రోల్ చెయ్యకపోతే దేశమంతా థర్డ్ వేవ్ వచ్చే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేరళ సీఎం పినరయి ప్రభుత్వానికి కేంద్రం పలు సూచనలు చేసింది. 'వ్యూహాత్మక లాక్‌డౌన్' అవసరమని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ఇళ్లల్లో చికిత్స పొందుతున్నవారు కొవిడ్ నిబంధనలు పాటించడం లేదని.. వారిపై దృష్టి వహించాలంది కేంద్రం. కరోనా కేసులు తగ్గకపోవడానికి ఇదే మెయిన్ రీజన్ అని వైద్యారోగ్యశాఖ అధికారులంటున్నారు. మైక్రో కంటైన్‌మెంట్ జోన్లను ఏర్పాటు చేయాలని, కఠిన నిబంధనలు అమల్లోకి తీసుకురావాలని ఆరోగ్య శాఖ సూచించింది.

## విశ్వంభర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నుడా చైర్మన్ కు ఘన సన్మానం

నెల్లూరు విశ్వంభర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తాళ్లూరి సువర్ణ కుమారి ఆధ్వర్యంలో నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ కు ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక స్టోన్హౌస్పేట ప్రాంతంలో ఉన్న శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో జరిగింది. ఈ సందర్భంగా విశ్వంభర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ తాళ్లూరి సువర్ణ కుమారి మాట్లాడుతూ ఆర్యవైశ్య వర్గాలకే తలమానికంలా అంచెలంచెలుగా రాజకీయరంగంలో ఎదుగుతూ తనకంటూ ఓ ప్రత్యేక దాటుకొని, నాయకుల అండదండలతో పాటు, ప్రజల ఆశీస్సులు మెండుగా పొందుతున్న నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ మరెన్నో నో ఉన్నతస్థాయి పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులతో పాటు పలువురు ముక్కాల ద్వారకానాథ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా తన వంతు తన ఆర్యవైశ్య వర్గంతో పాటు, సింహపురి ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యంగా, అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వ ప్రతినిధిగా నుడా చైర్మన్ అవకాశం దక్కిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సింహపురి ప్రజల అభివృద్ధి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## వినాయక చవితి పూజలో శాస్త్రీయ విజ్ఞానం

### డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు

తిరుపతి సెప్టెంబర్ 09,వినాయక చవితి సందర్భంగా వినియోగించే పత్రాలు, ఫలాలు, పుష్పాల్లో గొప్ప ఔషధగుణాలు ఉన్నాయని, ఈ పర్వదినం వెనుక ఎంతో శాస్త్రీయత ఉందని ప్రముఖ ప్రవచనకర్త డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని శ్వేత భవనంలో గల వెంగమాంబ హాలులో గురువారం టిటిడి ఉద్యోగులతో వినాయక చవితి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక చవితి విశిష్టత – పూజావిధానం – శాస్త్రీయత అనే అంశంపై శ్రీనివాసరావు ఉపన్యసించారు. తిరుమల కొండపై ఉన్న చెట్టు చేమ, రాయి అన్నీ దైవాంశ అన్నారు. స్వామివారి సన్నిధిలో ఉద్యోగం గొప్ప సేవాభాగ్యమని చెప్పారు. విఘ్నేశ్వర పూజవల్ల తెలివితేటలు, నిశిత పరిశీలన, జ్ఞాపకశక్తి విజయాలు సిద్ధిస్తాయన్నారు. అనంతరం వినాయకుడి కథ చదివి వినిపించారు. శ్వేత డైరెక్టర్ డా.ఎ.రామాంజులరెడ్డి మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను ఉద్యోగులు తప్పక పాటించాలన్నారు. పండుగలు ఇందులో భాగమేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అరుణాదేవి, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ డా. ఆకెళ్ల విభీషణ శర్మ, 80 మంది ఉద్యోగులు, అన్ని ప్రాజెక్టుల సిబ్బంది, శ్వేత సిబ్బంది పాల్గొన్నారు.

### శారదనికేతన్ స్కూల్ లో విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

విశాఖపట్నం జిల్లా అరకువేలి శారద నికేతన్ స్కూల్ విద్యార్థులకు యూనీటిఫర్ చారిటీ ట్రస్టు సభ్యులు అయిన నీలి నారాయణరావు, నీలిజోష్పిన్ చేతులు మీదుగా వంద మంది 6 తరగతి నుండి 10 వ తరగతి చదువుచున్నవిద్యార్థులకు సుమారు 6 వేలు ఖరీదైన 250 నోట్ బుక్స్ లు ఉచితంగా పంపిణీ చేశారు యూనీటిఫర్ చారిటీ ట్రస్టు వారికి శారద నికేతన్ స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యుడు కీల్లోసురేంద్ర, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

## పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

ఏలూరు సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్) పశ్చిమ గోదావరి జిల్లా లోని పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం అంతకంతకూ పెరుగుతోంది. పోలవరం ప్రాజెక్ట్ స్పిల్ వే వద్ద 32.35 మీటర్లకు గోదావరి వరద నీటిమట్టం చేరింది. స్పిల్ వే మీదుగా 7 లక్షల 32 వేల క్యూసెక్కుల ప్రవాహం నమోదయింది. శబరి, ఇంద్రావతి, సీలేరు ఉపనదుల సంగమంతో గోదావరి ఉధృతంగా పారుతోంది. కాఫర్ డ్యామ్ ఎగువ గ్రామాల్లోకి వరదనీరు దూసుకెళ్తోంది.

## బ్యాంకులో చోరికి విఫలయత్నం

హైదరాబాద్ సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని సైబరాబాద్ కమిషనర్ రేట్ కు కూతవేటు దూరంలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ లో దుండగులు చోరీకి యత్నించారు. కిటికీ గ్రిల్ తొలగించి లోనికి ప్రవేశించిన దొంగలు సీసీ కెమెరాల కేబుల్ కట్ చేసి స్ట్రాంగ్ రూమ్ తలుపులు తెరిచేందుకు విఫలయత్నం చేసారు. అది ఎంతకీ తెరుచుకోకపోవడంతో చేసేది లేక బ్యాంక్ లో ఉన్న కంప్యూటర్లు,హార్డ్ డిస్కులు,ఇతర సామగ్రిని ధ్వంసం చేసారు. గురువారం ఉదయం బ్యాంక్ తెరిచిన సిబ్బంది విషయం గమనించి రాయదుర్గం పోలీసులకు సమాచారం అందించారు. క్లూస్ టీం లను,డాగ్ స్క్వార్డ్ ను రంగంలోకి దించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఓ పురుషుడు,ఓ మహిళ ఈ చోరీకి యత్నించి ఉంటారని మరి కొందరు సైతం వీరికి సహకరించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు....

## భర్తనుకొట్టి.. భార్యను పొలాల్లోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారం!

గుంటూరు సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్) ఏపీలో మహిళలపై రోజు రోజుకు అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. గుంటూరు జిల్లా సత్తెనపల్లి లో బుధవారం రాత్రి మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. భర్తనుకొట్టి.. భార్యను పొలాల్లోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సత్తెనపల్లి మండలానికి చెందిన దంపతులు గుంటూరు నగరంలో ఓ వివాహానికి హాజరై బైక్పై వస్తుండగా మేడికొండూరు అడ్డరోడ్డు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బైక్పై వస్తున్న దంపతులను కొందరు దుండగులు అడ్డగించి భర్తపై దాడి చేశారు. అనంతరం భార్యను సమీపంలోని పొలాల్లోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిపై బాధితులు అర్ధరాత్రి సత్తెనపల్లి పోలీస్స్టేషన్కు వెళ్లగా.. ఫిర్యాదు తీసుకునేందుకు అక్కడి పోలీసులు నిరాకరించారు. ఘటన జరిగిన ప్రదేశం గుంటూరు అర్బన్ ఎస్పీ పరిధిలోకి వస్తుందని.. తమ పోలీస్స్టేషన్ గుంటూరు రూరల్ పరిధిలో ఉంటుందని తెలిపారు. దీంతో బాధితులు వెనుదిరిగారు. ఘటన ఎక్కడ జరిగినా జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును సంబంధిత పోలీస్స్టేషన్కు బదిలీ చేయాలంటూ ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నప్పటికీ సత్తెనపల్లి పోలీసులు ఫిర్యాదు తీసుకోవడానికి నిరాకరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ప్రియుడితో కలిసి భర్తనే హతమార్చబోయింది

ఒంగోలు సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్) ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం ఊళ్ల పాలెం దేవళం పల్లెపాలెం గ్రామంలో ఓ భార్య ప్రియుడి కోసం కట్టుకున్న భర్తనే హతమార్చబోయింది. వారి నుండి తప్పించుకున్న భర్త పోలీసులకు సమాచారం అందించాడు. ప్రియుడు పరారయ్యాడు. సింగరాయకొండ పోలీసులు భార్యను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఊళ్ల పాలేం గ్రామంలో దేవలం పల్లే పాలెంకు చేందిన కొక్కిలి గడ్డ సుబ్బారావు, వెంకటేశ్వరమ్మ కు వివాహమై 13 సంవత్సరాలు వీరికి ఇద్దరు మగ సంతానం. సుబ్బారావు దంపతులు కూలిపనులు రీత్యా హైదరాబాదు కు వెళ్లి పనిచేస్తుంటారు. ఈ క్రమంలో వెంకటేశ్వరమ్మకు గంటా సతీష్ తో పరిచయమైంది. పరిచయం ముదిరిఅక్రమ సంబంధం దాకా వెళ్లింది. ఈ విషయం తేలుసుకున్న భర్త సుబ్బారావు కాపురాన్ని తన సోంత గ్రామం దేవలం పల్లే పాలేంకు మకాం మార్చాడు. దాంతో బార్య వెంకటేశ్వరమ్మ భర్త పై కోపం పెంచుకుని భర్త అడ్డుతప్పించాలని ఆలోచనతో ప్రియుడిని పిలిపించి భర్తను హతమార్చేటందుకు ప్లాన్ వేసింది. అదికాస్తా విఫలం అయింది. భర్త కంప్లైంట్ అందిన నాలుగు గంటల వ్యవధిలో ప్రియుడు గంటా సతీష్ ని చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడి మోబైల్ సిగ్నల్స్ ఆదారంగా చీరాల రైల్వే స్టేషన్ లో కృష్ణా ఎక్స్ ప్రేస్ లో పారిపోతున్న సతీష్ ను గుర్తించి పోలీసుల అదుపులోకి తీసుకున్నారు..

## లోకేశ్ పర్యటనకు అనుమతినివ్వకపోవడం దారుణం

గుంటూరు సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)నారా లోకేశ్ పర్యటనకు పోలీసులు అనుమతించకపోవడం విచారకరమని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, మా జీ మంత్రి, నక్కా ఆనందబాబు అన్నా రు.గుంటూరు జిల్లాలోని నరసరావు పేట నియోజకవర్గంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పర్యట నకు పోలీసులు అనుమతించ కపోవ డం విచారకరమని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు.అనూష కుటుంబాన్ని పరామర్శించడం కోసం కొద్ది రోజుల క్రితమే నిర్ధారించుకున్న కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని, బాధిత కుటుంబాన్ని పరామర్శించడం తప్పా? అని ప్రశ్నిం చారు.టీడీపీ నాయకుల కార్యక్రమా లంటే వైసీపీ ఎందుకు ఉలిక్కిపడుతోం దని, ప్రతిపక్ష నాయకులుగా బాధితు లను పరామర్శించడం మా బాధ్యత అని అన్నారు.14 సంవత్సరాలపాటు సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడు వద్ద పనిచేసిన నాయకులకు విలు వివ్వాల్సివుందని, ప్రజాస్వామ్య యుతంగా చేసే ఆందోళనలను అడ్డు కోవడంలో అర్థంలేదని,ఇలా వ్యవహా రిస్తే వైసీపీ రాబోయే రోజుల్లో ప్రతిపక్ష పాత్ర పోషించక తప్పదని అన్నారు.

## తిరుమలలో శాస్త్రోక్తంగా శ్రీ వరాహస్వామి జయంతి

తిరుమల, సెప్టెంబర్ 09 ఆదివరాహక్షేత్రమైన తిరుమలలోని శ్రీ భూ వరాహస్వామివారి ఆలయంలో గురువారం ఉదయం వరాహ జయంతి శాస్త్రోక్తంగా జరిగింది.ఇందులో భాగంగా ఉదయం కలశస్థాపన, కలశ పూజ, పుణ్యాహవచనం చేశారు. ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో స్వామివారి ఉత్సవర్లకు వేదోక్తంగా తిరుమంజనం, మూలవర్లకు ప్రోక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ మహావిష్ణువు లోక కల్యాణం కోసం శ్రీ వరాహస్వామివారి అవతారమెత్తి హిరణ్యాక్షుని సంహరించి భూదేవిని రక్షించినట్లు పురాణాల ద్వారా తెలుస్తుందన్నారు. స్థలమహత్యం ప్రకారం తిరుమలలో తొలి పూజ, తొలి నివేదన శ్రీ వరాహస్వామివారికే చేస్తారని చెప్పారు. ప్రతి సంవత్సరం శ్రీవరాహస్వామి జయంతిని టిటిడి శాస్త్రోక్తంగా నిర్వహిస్తోందని తెలిపారు. వరాహజయంతిని పురస్కరించుకొని స్వామివారి ఉత్సవర్లకు తిరుమంజనం నిర్వహించినట్లు, ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసి ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో ఎవి.ధర్మారెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో రమేష్‌బాబు, విజివో బాలిరెడ్డి, శ్రీవారి ఆలయ ఓఎస్డీ పాల శేషాద్రి పాల్గొన్నారు.

# కాల్ మనీ సూత్రధారి మళ్లి కోటేశ్వరరావు అరెస్టు

గూడూరు సెప్టెంబర్ 9, ( విభారె) రాష్ట్రంలో సంచలనం రేపిన గూడూరులోకాల్ మనీ వ్యవహారం ప్రధాన సూత్రధారి మళ్లి కోటేశ్వరరావును ఈరోజు గూడూరు రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు.. ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి రోజులు గడుస్తున్నా ఆరోపణలు ఎదుర్కొంటున్న మళ్లి కోటేశ్వరరావు ని విచారణ చేయకుండా,అరెస్టు చేయకుండా జాప్యం చేస్తున్నారని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న సమయంలో ఎట్టకేలకు ఈరోజు మళ్లి కోటేశ్వరరావు గూడూరు రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు, ప్రభుత్వ ఉద్యోగి గా ఉంటూ ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యంగా గూడూరు లో కాల్ మనీ వ్యాపారాన్ని సాగించారు మళ్లి కోటేశ్వరరావు. విద్యుత్ శాఖలో లైన్మెన్ గా ఉద్యోగం చేస్తూ ఉన్నా అదే శాఖలో పనిచేసే వాళ్ళే 40 మంది పైనే ఈ కాల్ మనీ పద్మ వ్యూహంలో చిక్కుకున్నట్టు తెలుస్తుంది, అధిక వడ్డీలు వసూలు చేస్తూ బాధితుల వద్ద అక్రమంగా కాళీ చెక్కులు, బ్యాంక్ ఏటిఎం లు తన వద్ద ఉంచుకుని తన నెంబర్ కే ఫోన్ పే క్రియేట్ చేసుకొని ఎంతోమంది ఉద్యోగస్తుల ని తీవ్రంగా వేధిస్తున్నారని బాధితులు తెలియచేశారు, కొందరు బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి మళ్లి కోటేశ్వరరావు మీద గూడూరు పట్టణంలోని టూ టౌన్ పరిధిలో శకుంతలమ్మ అనే బాధిత మహిళ ఫిర్యాదు చేయగా మహిళ ఫిర్యాదు మేరకు మళ్లి కోటేశ్వరరావు ని ఈరోజు అరెస్టు చేసారు.. ఈ కాల్ మనీ భూతానికి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడగా మరి ఎన్నో కుటుంబాలు సంఘంలో పరువు కోసం తమ బాధలు బయట పెట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురి అవుతున్న వేళ మళ్లి కోటేశ్వరరావు అరెస్టు తో చాలామంది బాధితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు... గూడూరు పోలీసులు కాల్ మనీ సూత్రధారి మీద లోతుగా విచారణ చేస్తే అనేక ఆర్థిక పరమైన సంచలన నిజాలు బయటకు వచ్చే అవకాశం ఉందని, కోటేశ్వరరావు యొక్క బ్యాంక్ ఖాతాలు పరిశీలిస్తే పోలీసువారికి మరిన్ని ఆధారాలు లభించి ఎంతో మందికి న్యాయం జరిగే అవకాశం ఉందని భాదిత ప్రజలు తెలియజేస్తున్నారు...

**జవ్వాజి సుంకన్న గౌడ్ సేవాసమితి ద్వారా గర్భిణీలకు ఉచిత భోజనం..**

నందికొట్కూర్ సెప్టెంబర్ 9, ( విభారె) నందికొట్కూరు పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు జవ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనం అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ దాసి సుధాకర్ రెడ్డి మరియు కమిషనర్ జి.అంకిరెడ్డి ఈ సందర్భంగా నందికొట్కూర్ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తూ .ప్రతి నెల నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుండి చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భిణీ మహిళలు మధ్యాహ్న భోజనం కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో జువాజీ సుంకన్న గౌడ్ సేవాసమితి ద్వారా గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజన ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జవ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ , గవర్నమెంట్ డా. సుబ్బరాయుడు , కౌన్సిలర్ లాలు ప్రసాద్, ముస్లిం మైనార్టీ తాలుకా అధ్యక్షులు అబుబక్కర్ , బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ నాగ సత్యనారాయణ , నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్ . జువాజీ సుంకన్న గౌడ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం

### - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

కర్నూలు సెప్టెంబర్ 9, ( విభారె) కర్నూలు లో గురువారం నాడు మట్టి వినాయకులను పూజిద్దాం – పర్యావరణాన్ని పరిరక్షిద్దామని గీతాంజలి నర్సింగ్ కళాశాల అధినేత శ్రీ పెరుగు విజయవర్ధన్ రెడ్డి అన్నారు. స్థానిక కర్నూలు నగరంలోని గాయత్రీ ఎస్టేట్ సర్కిల్ గీతాంజలి నర్సింగ్ కళాశాల నుండి రాజీవ్ విహార్ సర్కిల్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని గీతాంజలి నర్సింగ్ కళాశాల అధినేత శ్రీ పెరుగు విజయవర్ధన్ రెడ్డి గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వాద విద్యార్థి నాయకులు రాయలసీమ విద్యార్థి సంఘాల జెఏసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు గారు, ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఢ విద్యార్థి జెఏసి కన్వీనర్ ఎం మోహన్ గారు, గీతాంజలి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వసంతకుమారి గారు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బి భాస్కర్ నాయుడు, రాయలసీమ యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రవి కుమార్ మరియు నర్సింగ్ కళాశాల అధ్యాపకలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గందరగోళం మధ్యే చవితి

విజయవాడ, సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ లోనూ ఇదే గందరగోళం నెలకొంది. చివరి నిమిషంలో గణేష్ ఉత్సవాలకు ఏపీ హైకోర్టు పర్మిషన్ ఇవ్వడంతో ప్రజలు అయోమయంలో పడ్డారు. ఒక్కరోజులో మండపాలు, విగ్రహాల ఏర్పాటు చేసేదెలా అంటూ తలలు పట్టుకుంటున్నారు. ఏపీ హైకోర్టు కూడా పేరుకు పర్మిషన్ ఇచ్చిందే గానీ, అనేక ఆంక్షలు విధించింది. ప్రైవేట్ స్థలాల్లో గణేష్ ఉత్సవాలు జరుపుకోవచ్చంటూనే కండీషన్స్ అప్లై అంటూ ట్విస్ట్ ఇచ్చింది. ఇదే ప్రజలను గందరగోళంలో పడేసింది. కోవిడ్ రూల్స్ పాటించాలనడం వరకూ ఓకే, కానీ మండపాల్లో ఐదుగురికి మించి ఉండకూడదన్న నిబంధనే ఇబ్బందిగా మారిందంటున్నారు. ఎవ్వరికీ లేని రూల్స్ మాకే ఎందుకు పెడుతున్నారంటూ ప్రశ్నిస్తున్నారు.గణేష్ ఉత్సవాలపై ఏపీలో కొన్ని రోజులుగా రచ్చ జరుగుతోంది. ప్రభుత్వం ఆంక్షలు విధించడంతో హైకోర్టుకు వెళ్లారు. విగ్రహాల ఏర్పాటును అడ్డుకోవద్దంటూ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అయితే, వినాయకచవితికి ఒక్కరోజు ముందు పర్మిషన్ ఇవ్వడంతో విగ్రహాల ఏర్పాటుకు ప్రజలెవరూ ముందుకు రావడం లేదంటున్నారు వ్యాపారులు.వినాయక చవితి ఉత్సవాలకు ఏపీ హైకోర్టు అనుమతులు ఇచ్చింది. గణేష్ ఉత్సవాలపై దాఖలైన లంచ్ మోషన్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. ప్రైవేట్ స్థలాల్లో ఉత్సవాలు నిర్వహించుకోవచ్చునని స్పష్టం చేసింది. మతపరమైన కార్యక్రమాలను నిరోధించే హక్కు ప్రభుత్వానికి లేదంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రకారం మతపరమైన కార్యక్రమాలను నిర్వహించుకునే అధికారం ఉందని హైకోర్టు స్పష్టం చేసింది.

## దుర్గమ్మను దర్శించుకున్న సోనూ

విజయవాడ, సెప్టెంబర్ 9, (న్యూస్ పల్స్)జయవాడ కనకదుర్గమ్మ వారిని సినీనటుడు సోనూ సూద్ దర్శించుకున్నారు. ఆయనను ఆలయ అర్చకులు ఆహ్వానించి.. తీర్థ, ప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ అధికారులు ఆయనకు అమ్మవారి చిత్ర పటం, ప్రసాదంను అందజేశారు. కరోనా బారి నుంచి ప్రజలను కాపాడాలని అమ్మవారిని ప్రార్థించానని సోనూసూద్ తెలిపారు. సోనూసూద్ మాట్లాడుతూ దుర్గమ్మను దర్శనం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అందరినీ చల్లగా కాపాడాలని దుర్గమ్మను కోరుకున్నానని సోనూ సూద్ తెలిపారు.అంతకు ముందు.. విజయవాడ నగరంలో అంకుర ఆస్పత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకుర హాస్పిటల్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాను రియల్ హీరో కాదు నిజ జీవితంలో సామాన్యులే రియల్ హీరోస్ అని అన్నారు. సోనూ సూద్ చారిటీ ఫౌండేషన్ ద్వారా పేదలకు సహాయం అందించాలి అనుకుంటే అందించవచ్చని తెలిపారు.

# నిఫా వైరస్ కు అడ్డుకట్ట వేయడమెలాగో తెలుసా...

కరోనా కలవరం నుండి తప్పించుకోక ముందే నిఫా వైరస్ అందరినీ వణికిస్తోంది. తాజాగా కేరళ రాష్ట్రంలో 12 ఏళ్ల బాలుడు ఈ మహమ్మారి వల్ల ప్రాణాలు కోల్పోయాడు. బెస్ట్ ఎస్‌యూవీని సొంతం చేసుకునేందుకు ఇక్కడఇది ఎక్కడ నుండి వచ్చింది? దీని మూలాలేంటి? ఈ మహమ్మారి ఎవరి నుండి ఎక్కువగా సోకుతుంది.. చిమనుషుల నుండి మనుషులకు మాత్రమేనా? లేక జంతువుల నుండి కూడా మనకు సోకే ప్రమాదం ఉందా? దీని బారిన పడితే ప్రాణాలు కోల్పోవాల్సిందేనా? ఇది సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? ఒకవేళ ఈ వైరస్ బారిన పడితే తీసుకోవాల్సిన చికిత్స విధానాలేంటి అనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం... నిఫా వైరస్ లక్షణాలేంటి? ఇది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి?ఔతిజూజీష్ట నిఫా వైరస్ లక్షణాలేంటి? ఇది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? నిఫా వైరస్ అంటే ఏమిటి? నిఫా వైరస్ అంటే ఏమిటి? ప్రపంచ ఆరోగ్య సంస్థ(చిఉఔా) ప్రకారం నిఫా వైరస్ (ఔవు) అనేది ఒక వైరల్ సంక్రమణగా చెప్పబడుతోంది. ఇది జూనోసిస్ వర్గం క్రింద చేర్చబడింది. జూనోసిస్ అంటే, ఈ వైరస్ మనుషులను మాత్రమే కాకుండా, ఇతర రకాల జంతువులను కూడా ప్రభావితం చేయగలదు. ఈ వైరస్ ప్రభావానికి గురైన జంతువుల నుంచి మనుషులకు నిఫా వైరస్ సంక్రమిస్తుంది. ఇది సంక్రమించే మానవుల నుండి ప్రత్యక్ష, పరోక్ష కారణాల ద్వారా ఇతరులకూ ఈ వ్యాధి సంక్రమించవచ్చు. ఎక్కడి నుండి వచ్చింది.. ఎక్కడి నుండి వచ్చింది.. నిఫా వైరస్ మహమ్మారిని తొలిసారిగా 1998 సంవత్సరంలో పందుల పెంపకం వ్యక్తుల దగ్గర కనుగొన్నారు.

ఈ నిఫా వైరస్ గబ్బిలాలు, పందుల నుండి వేగంగా వ్యాపిస్తోందని నిపుణులు గుర్తించారు. ఈ వైరస్ సోకిన గబ్బిలాలు, పందులు ఏవైనా పదార్థాలను తిని వదిలేస్తే.. వాటిని తిన్న జంతువులకు కూడా ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఇది ఎలా సోకుతుందంటే.. ఇది ఎలా సోకుతుందంటే.. వైరస్ సోకిన గబ్బిలం లేదా పంది (గబ్బిలాలు ప్రాథమిక కారణంగా పరిగణించడం జరిగినప్పటికీ) ద్వారా మానవులకు వ్యాప్తి చెందుతాయి. అదేవిధంగా ఇతర నిఫా వైరస్ సోకిన వ్యక్తుల నుండి కూడా వ్యాపించవచ్చు. వ్యాధిసోకిన గబ్బిలాల లాలాజలం లేదా మూత్రంతో కలుషితమైన పండ్లు లేదా పండ్ల ఉత్పత్తులను తీసుకోవడం అనేది ఈ వ్యాధి యొక్క ప్రాథమిక వనరుగా భావించబడుతుంది. మొదట్లో వచ్చిన కేసుల్లో, జంతువులతో సన్నిహితంగా ఉన్న మనుషుల నుంచి మనుషులకు సోకే అంటువ్యాధిగా పరిగణించినప్పటికీ, ఆ తర్వాతి కాలంలో గబ్బిలాలు, మరియు పందులు కూడా వాహకాలుగా ఉన్నాయని నిర్ధారణకు రావడం జరిగింది. ఈ వైరస్ సోకిన గబ్బిలాలు తిన్న పండ్లను స్వీకరించడమనేది ఇన్ఫెక్షన్ విస్తృతంగా వ్యాపించడానికి గల ప్రధాన కారణంగా ఉంది. నిఫా వైరస్ లక్షణాలు నిఫా వైరస్ లక్షణాలు జ్వరం తలనొప్పి కండరాల నొప్పి గొంతునొప్పి వాంతులు కళ్లు తిరగడం మెమొరీ పవర్ తగ్గడం తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు. అధ్యయనంలో ఏం తేలిందంటే.. అధ్యయనంలో ఏం తేలిందంటే.. ఈ సంక్రమణలు, తీవ్రమైన శ్వాసకోశ సంబంధిత సమస్యల నుండి, ప్రాణాంతకమైన ఎన్సెఫలిటిస్ మరియు అసిమ్ప్టొమాటిక్ సంక్రామ్యతల వరకు వ్యాప్తి చెందుతాయి. నిఫా వైరస్ సోకిన పక్షంలో, మెదడువాపు లేదా మెదడులో విపరీతమైన మంటను అనుభవించవచ్చు. నిఫా వైరస్ లక్షణాలు ఐదు రోజుల నుండి రెండు వారాలలోపు బయటపడతాయట. ఈ వ్యాధి సోకిన వ్యక్తులు కోమాలోకి పోయే అవకాశం కూడా ఉందట. 75 శాతం కేసులు.. 75 శాతం కేసులు.. నిఫా వైరస్ సోకిన రోగుల యొక్క కుటుంబం మరియు సంరక్షకులలో అనేకమందికి, హ్యూమన్-టు-హ్యూమన్ సంక్రమణ (ట్రాన్స్మిషన్స్) జరిగినట్లు నివేదించబడింది కూడా. క్రమంగా, 2001 సమయంలో నమోదుకాబడిన సుమారు 75 శాతం కేసుల్లో ప్రధానంగా ఆసుపత్రి సిబ్బంది, హెల్త్ కేర్ ప్రొవైడర్స్, మరియు సందర్శకులు ఉన్నారని అధ్యయనాలు తేల్చాయి. అంతేకాకుండా, కొంత మంది తీవ్రమైన న్యుమోనియా, లేదా తీవ్రమైన శ్వాసకోశ సమస్యలకు కూడా గురికావొచ్చు. పరిస్థితిని చేయిదాటిన పక్షంలో ఎన్సెఫలైటిస్ మరియు మూర్ఛలు వంటి సమస్యలను కూడా ఎదుర్కొనవలసి ఉంటుంది. నివేదికల ప్రకారం.. నివేదికల ప్రకారం.. క్రమంగా రోగిని సుమారు 45 రోజులపాటు ఇన్క్యుబేషన్ పీరియడ్లో ఉంచవలసి ఉంటుంది. అఆఅ ప్రకారం, ఈ వైరస్ బారినపడి, బతికి బయటపడ్డ వారిలో దీర్ఘకాలిక దుష్ప్రభావాలు వ్యక్తిత్వపరమైన మార్పులు మూర్ఛ వంటి సమస్యలు కొనసాగే అవకాశాలు ఉండొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (చిఉఔా)యొక్క నివేదికల ప్రకారం ఈ వ్యాధిబారిన పడిన, సుమారు 20 శాతం మంది రోగులు ఇంకనూ శ్వాస సంబంధిత రుగ్మతలు, ఇతరత్రా నరాల బలహీనతలతో కూడిన పరిస్థితులను అనుభవిస్తూ జీవిస్తున్నారు. ఎలా నిర్ధారిస్తారు.. ఎలా నిర్ధారిస్తారు.. రోగుల నుండి ప్రయోగశాలకు రక్త మరియు మూత్ర నమూనాలను బదిలీ చేయడం, ప్రయోగాలు చేయడానికి తీసుకునే సమయం, అవసరమైన నమూనాల పరిమాణం, నాణ్యత, ల్యాబ్ లో టెస్టులు ఫలితాల మొదలైన అంశాల పరంగా వ్యాధినిర్ధారణ ఖచ్చితత్వం ఆధారపడి ఉంటుంది. వ్యాధి యొక్క తీవ్రమైన దశలో, రోగి వ్యక్తిగత క్లినికల్ హిస్టరీని కలిపి ఇన్ఫెక్షన్ గుర్తించడానికి ఆస్కారం ఉంది. రోగ నిర్ధారణ పరీక్షలలో శరీర ద్రవాలలో, రియల్-టైం పాలిమరేజ్ చైన్ రియాక్షన్స్ అదేవిధంగా ఎలిసా(ఇఒమోం) ద్వారా యాంటీబాడీ డిటెక్షన్ ప్రధానంగా ఉన్నాయి. పాలీమరేజ్ చైన్ రియాక్షన్ (ఖఅఫీ) ఎస్సే, ఎంజైమ్లతో సంబంధం ఉండే ఇమ్యూనోసోర్బెంట్ ఎస్సే (ఇఒమోం) మరియు సెల్ కల్చర్ ద్వారా వైరస్ ఐసోలేషన్ వంటి ఇతర పరీక్షలు కూడా వైరస్ నిర్ధారణలో సహాయం చేస్తాయి. ఎలా బయట పడాలంటే.. ఎలా బయటప డాలంటే.. నిఫా వైరస్ సోకిందా లేదా అనేది తొలి దశలో కచ్చితంగా నిర్ధారిం చలేం.

## సినీ పరిశ్రమ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

### ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫిలిం అసోసియేషన్ అధ్యక్షులు

నెల్లూరు సెప్టెంబర్ 9, ( విభారె)ఆంధ్ర ప్రదేశ్ సినీ పరిశ్రమ అభివృద్ధికి శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని ఆంధ్ర ప్రదేశ్ ఫిలిం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫిలిం అసోసియేషన్ తనపై నమ్మకం అప్పగించిన పనిని బాధితులను నెరవేరుస్తూ అసోసియేషన్ అభివృద్ధికి, సినీ పరిశ్రమ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. నెల్లూరు జిల్లాకు చెందిన తాను సినిమా కథలు రాస్తూ, మంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ అ అనుబంధ సంస్థ అయిన ఫాంట్ ఆఫ్ ఫిలిం అండ్ టెలివిజన్ ఆల్ ఇండియా ఫిలిం అసోసియేషన్ చైర్మన్ ఎం.ఎం మాలిక్ తన ప్రతిభను గుర్తించి అసోసియేషన్ కార్యదర్శిగా అవకాశం కల్పించారని ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్రమంలో చైర్మన్ అప్పగించిన పగిలి బాధితులను సక్రమంగా నెరవేరుస్తూ అసోసియేషన్ మరియు ఫిలిం డెవలప్మెంట్ కి అందించిన సేవలకు గాను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడం హర్షణీయమన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సినీ పరిశ్రమ అభివృద్ధికి, సినీ కళాకారుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. తనకు ఆరు నెలల పసిప్రాయంలోనే పోలియో సోకిందని తెలిపారు. ఈ క్రమంలో భౌతిక సామర్థ్యం కంటే మానసిక సామర్థ్యం గొప్పదని భావించి, ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందని తన జీవిత గాథను వివరించారు. స్టీఫెన్ హాకిన్స్, హెలెన్ కిల్లర్, సుధా చంద్రన్, జైపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వరరావు, నేపాల్ ధీర, తదితర దివ్యాంగులను ఆదర్శంగా తీసుకొని తన జీవిత పరమార్థాన్ని కి ఒక అర్థం తెలుసుకోవడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా తనకు ఫిలిం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు అప్పగించినా అసోసియేషన్ చైర్మన్ మాలిక్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బీరు వద్దు బ్రీజర్ ముద్దంటున్న చిట్టి ఫరియా




తెలుగమ్మాయి ఫరియా అబ్దుల్లా నటించిన తొలి చిత్రం 'జాతి రత్నాలు'తో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. క్యూట్ లుక్స్ నాటీ పెర్ఫామెన్స్ తో గుండెల్ని గుల్ల చేసింది ఈ హైదరాబాదీ సోయగం. ఫరియా విలక్షణమైన వ్యక్తిత్వం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది.ఫరియాకు ఇన్ స్టాగ్రామ్ లో బోలెడంత ఫాలోయింగ్ ఉంది. తరచుగా ఆమె డ్యాన్స్ వీడియోలతో షేక్ చేస్తుంటుంది. స్వతహాగానే తాను క్లాసిక్ డ్యాన్సర్ కం వెస్టన్ డ్యాన్సింగ్ స్టైల్స్ లో నైపుణ్యం ఉన్న తార కాబట్టి తన డ్యాన్సులకు అద్భుత స్పందన వస్తోంది. ఫరియాకి డ్యాన్సులు నటన కాకుండా ఇంకే అలవాటు ఉంది? అంటే.. వ్యక్తిగతంగా బ్రీజర్ సేవించడం అంటే ఇష్టమట. బకార్డి బ్రీజర్ ఇండియా లీగల్ ఏజ్ డ్రింక్స్ కంటే ముందున్న వాటిలో ఒకటి. ఇప్పుడు ఫరియా తన ఫేవరెట్ బ్రాండ్ తో చిలౌట్ చేస్తూ కనిపించింది.చేతిలో బ్రీజర్ బాటిల్తో నృత్యం చేస్తున్న వీడియో తాజాగా వైరల్ గా మారింది. ఈ వీడియోలో అమ్మడిలో ఉద్వేగం ఉత్సాహం స్పష్టంగా కనిపిస్తోంది. ఫరియా డ్రెస్సింగ్ సెన్స్ ఎనర్జీ మరో అదనపు ఆకర్షణగా ఉంది. జీవితం అంతా వినోదం ఆనందం అభిరుచి మేళవింపు అనేది తన ఉద్దేశం కావొచ్చు. మొత్తానికి బ్రీజర్ ప్రచారాన్ని కూడా తనదైన శైలిలో సరదాగా కానిచ్చేస్తోంది. బ్రీజర్ అనేది పండ్ల ఆధారిత ఆల్కహాలిక్ డ్రింక్. ఇది భారతదేశంలో 4.8 శాతం ఆల్కహాల్ ని కలిగి ఉంటుంది. ఇంచుమించి బీర్ తో సమానం. కానీ పండ్ల రసం రుచితో అందరికీ నచ్చేస్తుంది. ఇకపోతే ఇటీవల ఏపీలో ఆల్కహాల్ అమ్మకాల్లో బ్రీజర్ మాయమవ్వడం పెద్ద షాకిచ్చింది. కేవలం బార్లలో మాత్రమే బ్రీజర్లు అమ్ముతున్నారు మరి. తెలంగాణలో అయితే మంచి బ్రాండ్లకు అడ్డు లేదు.

# విశాల్ మాస్టర్ ప్లాన్.. యాక్షన్ ఫార్మాట్..!



కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ నటించే సినిమాలకు కోలీవుడ్ లో కూడా మంచి క్రేజ్ ఉంది. స్వతహాగా తెలుగువాడైన విశాల్.. తాను నటించే ప్రతీ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించే ప్రయత్నం చేస్తుంటారు. 'పందెం కోడి' 'పొగరు' 'భరణి' 'వాడు వీడు' 'పల్నాడు' 'రాయుడు' 'పూజ' 'అభిమన్యుడు' 'డిటెక్టివ్' వంటి చిత్రాలు విశాల్ కు ఇక్కడ మార్కెట్ క్రియేట్ చేశాయి. అయితే ఈ మధ్య అన్నీ మల్టీలాంగ్వేజ్ సినిమాలు చేస్తున్న విశాల్.. ఎక్కువగా యాక్షన్ జోనర్ నే నమ్ముకున్నట్లు అర్థం అవుతోంది.విశాల్ ఈ ఏడాది ప్రారంభంలో 'చక్ర' అనే యాక్షన్ థ్రిల్లర్ తో పలకరించాడు. ఈ క్రమంలో ఇప్పుడు మరో ఐదు ప్రాజెక్ట్స్ ని లైన్ లో పెట్టాడు. అయితే ఇవన్నీ కూడా యాక్షన్ ఫార్మాట్ లో రూపొందే సినిమాలే అవడం గమనార్హం. ఆనంద్ శంకర్ దర్శకత్వంలో విశాల్ హీరోగా నటించిన 'ఎనిమీ' సినిమా విడుదలకు రెడీ అయింది. మరో హీరో ఆర్య తో కలిసి చేసిన ఈ చిత్రాన్ని దసరా కు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ – ట్రైలర్ చూస్తే ఇదొక హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ అని తెలుస్తుంది.అలానే తూ.పా. శరవణన్ దర్శకత్వంలో విశాల్ నటిస్తున్న 'సామాన్యుడు' సినిమా షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. ఈ మూవీ కూడా యాక్షన్ ఫార్మాట్ లోనే తెరకెక్కుతోంది. దీని కోసం విశాల్ డూప్ లేకుండా కొన్ని రిస్కీ ఫైట్స్ చేశారు. ఇదే క్రమంలో విశాల్ స్వీయ దర్శకత్వంలో రానున్న 'డిటెక్టివ్ 2' లో యాక్షన్ కు పెద్ద పీట వేస్తున్నారు. ఈసారి డిటెక్టివ్ అద్వైత భూషణ్ విదేశాల్లో ఓ కేసుని చేధించే బాధ్యత తీసుకోబోతున్నారని తెలుస్తోంది. ఇక 'అభిమన్యుడు 2' సినిమా కూడా సైబర్ హ్యాకింగ్ నేపథ్యంలో రూపొందే స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ అని టాక్.విశాల్ పుట్టినరోజు సందర్భంగా ప్రారంభమైన 'చఎతిబప్టజీశ్రీ32' హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ అని మేకర్స్ తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కే ఈ చిత్రానికి ఎ వినోద్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. విశాల్ లైనప్ చూస్తుంటే అన్నీ యాక్షన్ ఫార్మాట్ సినిమాలే కనిపిస్తున్నాయి. దీంతో సినిమా అటు ఇటు అయినా హిందీ డబ్బింగ్ హక్కులు – నాన్ థియేట్రికల్ రైట్స్ తో సేఫ్ అవ్వొచ్చనే మాస్టర్ ప్లాన్ తో విశాల్ అలాంటి జోనర్ చిత్రాలు చేస్తున్నారని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# ఇదే జోరు కొనసాగితే వెయ్యి రికార్డ్ పక్కా



ఒకప్పుడు స్టార్ హీరోలు క్యారెక్టర్ ఆర్టిస్టులు ఒక్క రోజులో రెండు మూడు సినిమాల షూటింగ్స్లు లో పాల్గొన్న సందర్భాలు ఉన్నాయి. పెద్ద ఎత్తున సినిమాలు చేసిన స్టార్స్ ఈతరం వారిలో లేరు. ప్రస్తుతం ఉన్న యంగ్ స్టార్స్ పాతిక సినిమాలు చేయడం గొప్ప విషయంగా.. 50 సినిమాలు పూర్తి చేస్తే అద్భుతంగా.. వంద సినిమాలకు చేరువ అయితే నిజమా అన్నట్లుగా చూస్తున్నారు. అలాంటిది విజయ్ సేతుపతి వెయ్యి సినిమాల రికార్డును బ్రేక్ చేసేలా కనిపిస్తున్నాడు. ఎందుకంటే ఈయన హీరోగా.. విలన్ గా.. క్యారెక్టర్ ఆర్టిస్టుగా వరుసగా సినిమాలు చేస్తూనే ఉన్నాడు. పెద్ద ఎత్తున అంచనాలున్న సినిమాలను ఈయన చేయడం జరుగుతోంది.తమిళంలో కెరీర్ ను ఆరంభించిన విజయ్ సేతుపతి ప్రస్తుతం తెలుగు.. హిందీ ఇంకా ఇతర భాషల్లో కూడా సినిమాలు చేస్తున్నాడు. ఈమధ్య కాలంలో హీరోలు కేవలం హీరోగా మాత్రమే నటిస్తాను అంటూ మడి కట్టుకు కూర్చుంటున్నారు. కాని వారికి ఖచ్చితంగా విజయ్ సేతుపతి విభిన్నమైన వ్యక్తి అనడంలో సందేహం లేదు. ఎందుకంటే విజయ్ సేతుపతి వరుసగా విలన్ పాత్రలు చేయడంతో పాటు క్యారెక్టర్ ఆర్టిస్టుగా కూడా సినిమాలు చేస్తూ వస్తున్నాడు. బాక్సాఫీస్ వద్ద ఈయన సినిమాలు మంచి విజయాలను సొంతం చేసుకుంటున్నాయి. సినిమాలు మాత్రమే కాకుండా ఓటీటీ కంటెంట్ ను కూడా ఈయన చేస్తున్న విషయం తెల్సిందే.ఓటీటీ లో ఈయన చేస్తున్న సినిమాలు విడుదల అవుతున్నాయి... థియేటర్ల ద్వారా ఈయన సినిమాలు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి... డైరెక్ట్ శాటిలైట్ ద్వారా కూడా ఈయన సినిమాలు వస్తున్నాయి. ప్లాట్ ఫామ్ ఏదైనా కూడా ఖచ్చితంగా ఆకట్టుకునే విధంగా అందరిని మెప్పించే విధంగా విజయ్ సేతుపతి సినిమాలు ఉంటున్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు కామెంట్స్ చేస్తున్నారు. ఇదే జోరు కొనసాగించి సినిమాలు చేస్తే రాబోయే రోజుల్లో అత్యధిక సినిమాల్లో నటించిన నటుడిగా రికార్డు దక్కించుకోవడం ఖాయం అంటున్నారు.ఈ నెలలో ఇప్పటికే 8 రోజులు పూర్తి అయ్యాయి.. రాబోయే 22 రోజుల్లో ఈయన నాలుగు సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఒక్క నెల గ్యాప్ లో నాలుగు సినిమాలు అంటే మామూలు విషయం కాదు. ఈయన చేతిలో ప్రస్తుతం పది నుండి పదిహేను సినిమాలు ఉన్నాయి. అవన్నీ కూడా వచ్చే ఏడాదిలోనే విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి ఈ సినిమాల జోరు కంటిన్యూ చేస్తే విజయ్ సేతుపతికి గిన్నిస్ రికార్డు కూడా దక్కుతుంది అనే నమ్మకం వ్యక్తం అవుతోంది.




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**